quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 228 | శుక్రవారం, మే 10 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## నాలుగో విడత ఎన్నికలకు సమీపిస్తున్న గడువు

- 13న దేశవ్యాప్తంగా నాలుగో విడత ఎన్నికలు
- 11న సాయంత్రం ముగియనున్న ప్రచారం
- ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఇసి ఏర్పాట్లు
- ఎపిలో సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక ఫోకస్



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే ):** దేశవ్యాప్తంగా నాలుగో దశ సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడింది. మే13న నాలుగో విడత ఎన్నికలు జరుగగనున్నాయి. ఇందులో ఉబయ తెలుగు రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఎపిలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇందుకోసం పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. శనివారం 11వ తేదీ సాయంత్రంతో ప్రచారం ముగియనుంది. ఈ క్రమంలో ఎన్నికలకు 48 గంటల ముందు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఏపీలో పలు జిల్లాల్లో సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని.. అలాంటి చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎండదెబ్బ తగలకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఈసీ రాజీవకుమార్ సూచించారు. ఈనెల 13 న నాలుగవ దశలో ఎన్నికల జరిగే రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజకుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 14 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ నెల 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర పరిశీలకులు, ప్రత్యేక పరిశీలకులు, ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులకు రాజీవ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. నాల్గవ దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తదితర 14 రాష్ట్రాలతో పాటు మిగతా 4లో...

## రాజ్యాంగం రద్దు కుట్రలపైనే మా పోరాటం

- మోడీ దోచిన సొమ్ముతో పేదలకు పంచుతాం
- ఆదానీ అంబానీలకు దోచిపెట్టిన మోడీ
- ప్రతి మహిళ ఖాతాలో లక్ష వేస్తాం
- నిరుద్యోగులకు 8500 భృతి కల్పిస్తాం
- ఉపాధి కూలీని 400కు పెంచుతాం
- సరూర్‌నగర్ జనజాతర సభలో రాహుల్



**హైదరాబాద్,(క్విక్ టుడే ):** ప్రస్తుత ఎన్నికలు రెండు సమూహాల మధ్య జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఓ వర్గం రాజ్యాంగాన్ని రక్షించాలనుకుంటుంటే.. మరో సమూహం రాజ్యాంగం అవసరం లేదు, రద్దు చేస్తామని చెబుతోందని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ సరూర్ నగర్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనజాతర సభలో రాహుల్ ప్రసంగించారు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు.. ఇలా అన్నీ రాజ్యాంగం ద్వారానే వచ్చాయని, అలాంటి రాజ్యాంగంతోపాటు రిజర్వేషన్లను కూడా రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోందని ఆరోపించారు. మహామహా మిగతా 4లో...

## మోదీ పాలన వల్ల ప్రమాదంలో రాజ్యాంగం

- రాజ్యాంగ రోణకు నడుం బిగించిన కాంగ్రెస్
- గాడిద గుడ్డు ఇచ్చిన మోడీకి బుద్ధి చెప్పాలి
- ఏమీ చేయని బిజెపికి ఎందుకు ఓటేయాలి
- ప్రజలంతా కాంగ్రెస్ వెంట నడవాలన్న రేవంత్



**హైదరాబాద్,(క్విక్ టుడే ):** మోదీ పాలన వల్ల రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల రక్షణకోసం కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. ఇందుకు ప్రజలు మద్దతు తెలపాలన్నారు. తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చిన మోడీని ఓడించాలన్నారు. గత పదేళ్లుగా ఏమీ చేయని మోడీకి మరోమారు ఎందుకు ఓటేయాలని అన్నారు. సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన జనజాతర భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జి దీపా దాస్ మున్షీ, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం, చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సభలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ ఎన్నికలు మన జీవన్మరణ సమస్య అని చెప్పుకొచ్చారు. తాము ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. రిజర్వేషన్లపై దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణం మిగతా 4లో...



## కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది

- రాహుల్ పిల్ల చేష్టలు..మోడీ గ్యారెంటీల మధ్య పోటీ
- తెలంగాణలో 10సీట్లకు పైగానే గెలుస్తున్నాం
- భువనగిరి సభలో అమిత్ షా విమర్శలు

వివరాలు 4లో



## మోడీజీ మీ ఇడి,సిబిఐలు ఏం చేస్తున్నాయి

- విమర్శలపై కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్,(క్విక్ టుడే ):** అదానీ, అంబానీలు కాంగ్రెస్ పార్టీకి టెంపోల నిండా డబ్బు పంపుతుంటే ప్రధాని మోదీకి అత్యంత ఇష్టమైన ఈడీ, సీబీఐ, ఐటీ ఎందుకు మౌనంగా ఉన్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. వేములవాడలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'తెలంగాణ గడ్డ నుంచి నేను ఒకటి అడగాల మిగతా 4లో...

## బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- ఆరు గ్యారెంటీలు..420 హామీలు
- ఇచ్చిన హామీల్లో ఫ్రీ బస్సు మాత్రమే అమలు
- గోదావరి చుట్టూ జలధారలు నిర్మిస్తే మాయం చేశారు
- రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వచ్చాయ్
- రెప్పపాటు పోకుండా ఇచ్చిన కారెంట్ కూడా మాయం
- ఎన్నికల తరవాత ఈ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో..
- కరీంనగర్ ప్రచారంలో కెసిఆర్ విసుర్లు..విమర్శలు



**కరీంనగర్,(క్విక్ టుడే ):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పినవన్నీ బూటకపు హామీలు అని.. అరచేతిలో వైకుంఠం చూపించారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా కరీంనగర్ పట్టణంలో పర్యటించిన కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో మోసం చేసిందని మండిపడ్డారు. రైతుబంధు కింద రూ.15వేలు ఇస్తామని చెప్పారని.. ఇవ్వకుండా దోఖా చేశారని.. మేం రెండు వేల పింఛన్ ఇస్తే 4 వేలు ఇస్తామని చెప్పి దోఖా చేసింద్రు అని మండిపడ్డారు. మేం ఇచ్చిన వాటికి డబుల్, త్రిబుల్ ఇస్తామని చెప్పి ప్రజలను మోసగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు 5 లక్షల గ్యారంటీ కార్డు ఇస్తామన్నారు.. ఎవరికైనా ఇచ్చింద్రా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల్లో మహిళలకు ఫ్రీ బస్సు మాత్రం నెరవేర్చారని కేసీఆర్ అన్నారు. ఈ స్కీమ్‌తో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని అన్నారు.గోదావరి నిండా బ్యారేజిలు కట్టి అమృతధారల్లాంటి నాలుగు జలధారలను ఈ కరీంనగర్ చుట్టూ నిర్మించామని కేసీఆర్ తెలిపారు. కానీ అవన్నీ ఇవాళ మాయమైనయని అన్నారు. మళ్లీ ఊళ్లళ్లకు బోరుబండ్లు వస్తున్నాయని.. మిగతా 4లో...

## ముగిసిన పట్టబద్ర ఎమ్మెల్సీ నామినేషన్లు

### నేడు నామినేషన్ల పరిశీలన..27న ఎన్నిక

**వరంగల్,(క్విక్ టుడే ):** నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు గురువారంతో నామినేషన్ల గడవు ముగిసింది. మే10నుంచి నామినేషన్ల పరిశీలన ప్రారంభం అవుతుంది.13 వరకు ఉపసంహరణ గడువు ఉంది. మే 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. జూన్ 5న కౌంటింగ్ జరగనుంది. ఈ స్థానానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 2021 మార్చిలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు పదవీకాలం ఉంది. అయితే గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన మిగతా 4లో...

## పద్మవిభూషణుడు చిరంజీవి...

- రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం
- అట్టహాసంగా పద్మ పురస్కారాలు



**న్యూఢిల్లీ,మే9(క్విక్ టుడే ):** మెగాస్టార్ చిరంజీవి దేశంలోని రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ అందుకున్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ మిగతా 4లో...

## మూడేళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో

# నల్లగొండను అభివృద్ధి చేస్తా

**అధికారంలోకి రాగానే మొదటి సంతకం 100 కోట్లతో ముషంపల్లి రోడ్డు పనులపై చేశా**

**కెసిఆర్ చేసిన పాపాల వల్ల కరువు వచ్చింది**

**రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 9, (క్విక్ టుడే ) :** రాబోయే మూడేళ్లలో కనిగిరి కనివిని ఎరగని రీతిలో నల్లగొండను అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. గురువారం నల్లగొండ నియోజకవర్గం కనగల్ మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికి చేతులెత్తి నమస్కారం చేస్తున్న అన్నారు. నూతనంగా మన పార్టీలోకి వచ్చిన జడ్పీటీసీ చిట్ల వెంకటేశం కి స్వాగతం సుస్వాగతం పలికారు. కనగల్ అంటే కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట అని కొనియాడారు. పదవిలో ఉన్నప్పుడు ఎక్కువ కాలం ప్రతిపక్షంలో ఉన్న అన్నారు. గత ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చిన మీకు పాదాభివంధానం చేస్తున్న అన్నారు. అధికారంలోకి రాగానే మొదటి సంతకం 100 కోట్లతో ముషంపల్లి రోడ్డు పని మీద చేసిన అన్నారు. కెసిఆర్ చేసిన పాపల వల్ల కరువు వచ్చిందిఅన్నారు. 2004 లో ఏ ఎన్ ఆర్ పి కాలువ గురించి ఆలోచన చేసి రైతుల కోసం 2000 కోట్లు పెట్టి ఎస్ ఎల్ బి సి టన్నెల్ ఏర్పాటు చేసి దాదాపు 90% పనులు పూర్తి చేసిన అన్నారు. నేను పార్టీ మారనందుకు కెసిఆర్ దుర్మార్గుడు 10 ఏండ్లల్లో కనీసం 10% నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడు అని బాధపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రివర్యులు ఉత్తమ్ తో మాట్లాడి మళ్ళీ పనులు ప్రారంభించిన 2 నెలల్లో పూర్తి చేసి అన్ని ఎకరాలకి నీళ్లు అందిస్తాను అన్నారు.నాకు వచ్చిన మెజారిటీ కంటే 5 వేల మెజారిటీ ఎక్కువ రావాలి అని కార్యకర్తలను కోరారు. మీరంతా నన్ను ఎంతగా ప్రేమిస్తారో మిమ్మల్ని నేను అంతకంటే ఎక్కువ ప్రేమిస్తాను అన్నారు. కొత్తగా మన పార్టీలోకి వచ్చిన వారితో కలిసి మెలిసి ఉండండి కార్యకర్తలకు నాయకులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలే నా కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న మీ అందరి కోసం సమయం కేటాయిస్తా అన్నారు. నా ఎన్నికలు అనుకోని మీరంతా బాగా కష్టపడి పనిచేయాలి అన్నారు. మీ అందరికి ఒకటే చెప్తున్నా ఈ 3 రోజులు కష్టపడి భారీ మెజారిటీ తీసుకురావాలని నాయకులను కార్యకర్తలను కోరారు.సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకి జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించుకుంటాను అన్నారు. త్వరలో బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా అంతరించి పోతుందిఅన్నారు. టిఆర్ఎస్ పార్టీ కి పోటీ చేసే నాయకులు కూడా ఉండరు అన్నారు. ఆగష్టు 15 లోపల రైతులకి 2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం అన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి

**- ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీస్ - నల్లగొండ జిల్లా ఎస్పి చందనా దీప్తి**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 9, (క్విక్ టుడే ) :**

పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కేంద్రం బలగాల అధికారులు, జిల్లా పోలీసు అధికారులు ఎన్నికల నిర్వహణకు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు,చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ ఈ నెల 13 న జరిగే పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల ఎవ్వరినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. రూట్ మొబైల్ అధికారులు డి ఆర్ సి సెంటర్ నుండి ఈవీఎం లు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డి ఆర్ సి సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితులల్లోనూ ఈవీఎం లను వదిలి వెళ్లరాదన్నారు. ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి అని అందుకు లోకల్ ఎస్సై, రూట్ మొబైల్ ఇంచార్జి అధికారి కమ్యూనికేషన్ లో ఉంటూ కో ఆర్డినేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %×=దీచీ% కమాండెంట్ పెమ్ తుండిక్,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి. రాములు నాయక్,అడిషనల్ ఎస్పీ డిటీసీ రమేష్,యస్.బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ శివ రామ్ రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ,సిఐలు, ఎస్సై లు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


# ప్రపంచంలోనే ఆకర్షణీయమైన నాయకుడు నరేంద్ర మోడీ

**- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు గెలవబోతున్నాం**

**- రాజ్యసభ సభ్యులు, డాక్టర్ లక్ష్మణ్**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 9, (క్విక్ టుడే ) :** నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ప్రపంచంలోనే ఆకర్షణీయమైన నాయకుడిగా ఏదిగాడని, ఆయనకు దేశంలో ఎవరు సాటి రారని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దేశ సంపదను వనరులను ముస్లింలకు దోచుపెట్టడానికి ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాం పెట్రో చేసిన వ్యాఖ్యలను ఖండించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కుటుంబ రాజకీయలను అవినీతి రాజకీయాలను కోకటివేలతో నరేంద్ర మోడీ పెగ్లించారని అన్నారు. రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కంటే నెహ్రూ పాత్ర ఎక్కువ అని కాంగ్రెస్ అనడం వారికి రాజ్యాంగం పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ఎస్సీ ఎస్టీ బీసీ జపం చేస్తున్నట్టు నటిస్తున్నాడని విమర్శించారు. చర్యలు మాత్రం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను అవమానించేలా ఉన్నాయన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను ఎవరు ఆపలేరన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలువబోతున్నామన్నారు. బిజెపిని ఓడించడానికి కాంగ్రెస్ విఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. విద్యార్థులు యువకులు మేధావులు నరేంద్ర మోడీ పాలన పై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రేపు రాబోయే వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నట్టు వెల్లడించారు. అనంతరం కలెక్టరేట్ కు బయలుదేరి వెళ్లి పట్టభద్రుల శాసనమండలి సభ్యునిగా గుజ్జల ప్రేమేందర్ రెడ్డి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నూకల నరసింహారెడ్డి, మాధగోని శ్రీనివాస గౌడ్. పిల్లి రామరాజు యాదవ్, శ్రీదేవి రెడ్డి, నివేదిత రెడ్డి, బొబ్బ భాగ్యరెడ్డి, తదితరులు ఉన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ప్రచారం..
### అఖిలపక్ష నాయకులు



**పినపాక, మే 9, క్విక్ టుడే న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం పాములపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరిగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం పని ప్రదేశాలకు అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు గురువారం వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు ప్రజలకు చేసిన న్యాయమేమీ లేదని మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ, హిందువుల ముస్లిం, మరియు క్రిస్టియన్స్ మధ్య విభేదాలు తెచ్చే పార్టీ, బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తాయని తెలిపారు., అలాగే ముస్లిమ్స్ కు రిజర్వేషన్ తీసేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చేది అని, ఇండియా కూటమి బలపరిచిన ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తు కు ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ఇండియా కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదకేశవరెడ్డి, ఓరిగంటి రమేష్ బాబు, బానోత్ సదర్ లాల్, మట్ట వీరభద్రారెడ్డి, వలబోజు మురళి, గొల్లపల్లి నరేష్ కుమార్, బైగాని శివ గౌడ్, కోలా శశికాంత్, పాములపల్లి నాయకులు గాదె వెంకట్ రెడ్డి, బట్ట సత్యనారాయణ, లోడిగా నరసింహారావు, భాస్కర్,రాజు సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, సిపిఎం నాయకులు మండిపూడి సాంబశివరావు, పాయం నరసింహారావు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

## కేంద్ర ప్రభుత్వ మతోన్మాద బిజెపి నిరంకుశ పాలనను ఓడిద్దాం



**చెన్నూర్, మే 09, క్విక్ టుడే న్యూస్ :** చెన్నూరు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి పి ఐ చెన్నూరు నియోజకవర్గ కార్యదర్శి మిట్టపెల్లి పౌల్ మాట్లాడుతూ కేంద్రంలో శ్రీ నరేంద్ర మోదీ పాలనలో ఉన్నత స్థాయి వర్గాలకు అందలము ఎక్కిస్తూ సామాన్య నిరుపేదలను అట్ట డుగున త్రొక్కేస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థలను ఆధాని, అంబానీలకు అమ్ముతున్నారు. మైనారిటీ లను మతము పెరిట వారి ప్రార్థన స్థలాలను కూల్చి వేయడం కాల్చి వేయడము చేస్తున్న ది.ఇటు వంటి మతోన్మాద బిజెపి ప్రభుత్వన్ని గద్దె దించి లౌకిక ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయలని నియోజక వర్గ ప్రజాలకు పిలుపు నివ్వడం జరుగుతూంది. సి పి ఐ బలపరుస్తున్నా కాంగ్రెస్ పార్టి పెద్దపల్లి పార్లమెంటు నియోజక వర్గ అభ్యర్తి శ్రీ గడ్డం వంశీ కృష్ణ ను భారీ మేజారిటీతో గెలిపించాలనీ చెన్నూరు నియోజక వర్గ ప్రజలను కోరుతున్నాం.ఈ సందర్భములో మోడీ పాలనలో (ప్రజాస్వామ్యం విధ్వంసం) అనే బుక్ ను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణం నాయకులు కె. దేవానందం, చెన్నూరు మండల కార్యదర్శి నెన్నల సమ్మయ్య, చెన్నూరు పట్టన ఇంచార్జి చందు, సతీష్, రంజిత్, గుండల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం



**చెన్నూర్, మే 09. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ మండలంలోని ఎస్ సి కాలనీలో ఎన్నికలు ప్రచారంలో భాగంగా గడ్డం వంశీ క్రిష్ణ ని పెద్దపెల్లి పార్లమె ంటు ఎంపి గా భారీ మెజా రిటీతో గెలిపించాలని, బిఆర్ ఎస్ బీజేపీ పార్టీ నాయకుల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని,రాహుల్ గాంధీ గారు ఇచ్చిన పంచ న్యాయలను అమలు చేసి తీరుతామని,ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి వంశి క్రిష్ణ నీ గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలిపెల్లి తిరుపతి, రాజా సమ్మయ్య, అత్కూరి మధు, అత్కూరి మహేష్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపే తథ్యం



**బోడుప్పల్, క్విక్ టుడే న్యూస్ :** దేశంలో ఉన్న అన్ని పార్లమెంట్ సెగ్మెంట్లలో మల్కాజిగిరి పార్లమెంట్ సీట్ చాలా పెద్దది, సుమారు 36 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఈటల ముందు దిగదుడుపే.. ఈటల రాజేందర్ గత 10 సంవత్సరాల నుండి జనం మధ్యలో ఉండి ప్రజా నాయకుడుగా ఎదిగారు. అన్ని సర్వేల ప్రకారం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపే తథ్యమని చెబుతున్నాయి. కనీసం ఒక లక్ష మెజారిటీతో ప్రత్యర్థులపై విజయం సాధిస్తారని మేడ్చల్ మల్కాజిగిరి ఓటర్లు అభిప్రాయపడుతున్నారు. చాల పెద్ద ఏరియా అయినా కూడా చాల మటుకు ఈటల రాజేందర్ స్వతహాగా బస్తీ సమావేశాలు, అపార్ట్మెంట్ సమావేశాలు మరియు కూడలి సమావేశాలు ఏర్పాటుచేసి ప్రచారం కొనసాగించారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం తీవ్రమైన ఎండలను కూడా లెక్కచేయకుండా బోడుప్పల్ బీజేపీ ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, ప్రాంతీయ నాయకులు, కార్యకర్తలు అన్నీ కాలనీలు, బస్తీలు తిరిగి ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. నిన్న ఈరోజు 23వ వార్డ్ లో గల సప్తగిరి హిల్స్, గాయత్రి హిల్స్ అలాగే ఇతర కాలనీలు దాసరి మహేష్ యాదవ్, జిల్లా బీజేపీ కార్యదర్శి తలారి రవి యాదవ్, అఫ్జల్, రాష్ట్ర ఏస్టి మోర్చ నాయకులు ఎనుగుల లక్ష్మయ్య, ప్రాంత నాయకులు నంద్ కుమార్ జోషి, ప్రేమ్ కుమార్, వేణుగోపాల్, శ్రీనివాస్, సాయి యాదవ్, తూర్పాటి సత్యం మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలతో తిరిగి ఇంటింటా ప్రచారం చేయడం జరిగిందని ఓటర్లు ఈటెల వెంబడే ఉన్నారని అలాగే ఆయన గెలుపేధ్యేయంగా ఇంకా మిగిలిన ప్రచార రోజులలో ఉధ్రుతంగా స్ట్రీట్ కార్నర్ సమావేశాలు, ఇంటింటా ప్రచారాలు చేసి ఈటల రాజేందర్ గెలుపు కోసం బోడుప్పల్ బీజేపీ నాయకులు ఇంకా శ్రమిస్తున్నారని మేడ్చల్ రూరల్ జిల్లా సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్ కె. గురునాథ రావు తెలిపారు. చివరిగా ప్రతి ఓటరు తన ఒక్క ఓటు వేయకపోయినా ఏమికాదు అనుకోకుండా ఒక దేశ భక్తుడిగా తన కర్తవ్యాన్ని గుర్తించి ఎంత ఎండలు ఉన్నా, తమ పనులు ఎన్ని ఉన్నా ఓటింగ్ సమయంలో అన్ని పక్కన పెట్టి తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దండంపల్లిలో వంద మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 9. (క్విక్ టుడే ) :** కాంగ్రెస్ పార్టీలో నూతన చేరికలతో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం నల్గొండ మండలం దండంపల్లిలో పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు ఈరోజు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కాపీ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీలకు చెందిన వారు చేరడంతో ప్రతి బూత్ లో మెజార్టీ పెరగాలన్నారు. ఆ దిశగా పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించి నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఇచ్చిన మాటను మనం నిలబెట్టుకోవాలన్నారు. మెజార్టీ వచ్చిన గ్రామాలలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో అభివృద్ధి పనులను మరింత ఎక్కువగా కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లెబోయిన ఆంజనేయులు, మాజీ సర్పంచ్ అల్లి నాగలక్ష్మి శంకర్, ఎంపీటీసీ చింత ఎల్లమ్మ, పిఎసిఎస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య, గిరి చైతన్య, రమేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారిలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పామనగుండ్ల అశోక్ యాదవ్, యాదవ్ సంఘం అధ్యక్షుడు అల్లి పాండు,అల్లి వెంకన్న పామనుగుండ్ల సత్తయ్య అల్లికవిత, పామనుగుండ్ల బాలరాజు తదితరులు ఉన్నారు.

## కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు ఖాయం
### కేతావత్ బిల్యా నాయక్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే9. (క్విక్ టుడే ) :** నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డి గేలుపు కోరుతూ దేవరకొండ పట్టణం లోని 9, 10వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో క్రిష్ణ రెడ్డి గేలుపు ఖాయం అని ప్రజలు కేసిఆర్ వైపే మొగ్గ చూపుతున్నారు,కేసిఆర్ అభివృద్ధి పథకాలను గుర్తు చేసుకుంటన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిండి మండల ఎంపీపీ సునిత జనార్ధన్ రావు,నల్గోండ మాజి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సతీమని రమాదేవి, విజయారెడ్డి, దేసిడి శ్రీలత, మాదవి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు, గాజుల రాజేష్, సత్యనారాయణ, వేముల రాజు, హరి నాయక్, మోతిరాం, నాగార్జున, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కే మా మద్దతు
### తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మొండి కత్తి లింగన్న



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 9, (క్విక్ టుడే ) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంటు నియోజకవర్గాలలో టిఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మొండి కత్తి లింగన్న వెల్లడించారు. గురువారం నల్లగొండలోని కేబిఆర్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మొండి కత్తి లింగన్న మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణలో 17 పార్లమెంటు నియోజకవర్గాలలో కూడా..బి ఆర్ఎస్ పార్టీ కి తమ మద్దతు ప్రకటించారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ దళితులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. దళితుల సంక్షేమం, అభ్యున్నతికి, ఆర్థిక అభివృద్ధి కోసం దళిత బంధు ప్రవేశపెట్టినఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు, కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలనుమోసం చేసింది అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఐదు నెలల పరిపాలనలోనే ప్రజలు విసిగి వేసారి పోయారని ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారన్నారు. బిజెపి వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట తప్పింది.. అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బిజెపిని నమ్మి మోసపోవద్దని,వారు విజ్ఞప్తి చేశారు. కాబట్టి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి, కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో,గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 నియోజకవర్గాల్లో.. మాదిగ జాతి మొత్తం.. బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలబడి భారీ మెజార్టీతో పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ విలేకరుల సమావేశం లో ఎర్ర ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా నరేందర్ జిల్లా యువసేన నాయకులు ఇంజమూరి వెంకన్న, సూర్యాపేట ఇంచార్జ్. పేర్ల చంద్రయ్య సీనియర్ నాయకులు నకరికంటి కృష్ణ,మిర్యాలగూడ యువసేన నాయకులు బంగారయ్య, కొమ్ముకోటయ్య తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటి విద్యాసాగర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ జిల్లా ప్రతినిధి. మే 9.(క్విక్ టుడే) :** నల్గొండ పట్టణంలోని పోలీస్ ఆడిటోరియంలో కర్నాటి విద్యాసాగర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బావగారు కర్నాటి విద్యాసాగర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, సీనియర్ నాయకులు పాశం రాంరెడ్డి , గుత్తా జితేందర్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి పార్టీ బిజెపిని గద్దె దించాలి
### సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 9. (క్విక్ టుడే) :** అత్యంత అవినీతికరమైన పార్టీ అయిన బిజెపిని ఓడించి లౌకిక కూటమి అయిన ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య భవనం నల్లగొండలో సిపిఎం నల్లగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెట్టుబడిదారులకు దేశాన్ని దోచి పెట్టారని దేశమంతా గగ్గోలు పెడుతుందని తెలిపారు. అదాని అవినీతి సామ్రాజ్యాన్ని బట్ట బయలు చేసిన అతనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కరోనా టైంలో పీఎంకే నిదికి వందల కోట్లు వచ్చి చేరాయని ఇంతవరకు ఆ డబ్బులు దేనికోసం ఖర్చు పెట్టారో చెప్పడం లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ కొండ వెంకన్న జిల్లా అంజయ్య మూసుకు బిక్షం కోట్ల అశోక రెడ్డి మానుపాటి ఎల్లయ్య గోలి నరసింహ బొల్లు రవీందర్ బొల్లోజు భారతమ్మ కండే యాదగిరి కట్ట అంజయ్య మల్లె బోయిన లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెం నుండి రఘువీర్ రెడ్డికి భారీ మెజారిటీ రావాలి
### నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి







**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 9, (క్విక్ టుడే ) :** నల్లగొండ పట్టణం మర్రిగూడెం లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన మీటింగ్ కు,కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో మన మర్రిగూడెం నుండి అత్యధిక మెజారిటీ తీసుకువచ్చి నియోజకవర్గం వ్యాప్తంగా మన ఊరు పేరు మారుమోగేలా చేయాలనీ సూచించారు ఈ 5 రోజులు కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకి తెలియజేసారు. ఎలక్షన్ కోడ్ పూర్తి కాగానే మన గ్రామంలో అందరికి ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాదే అన్నారు, ఇప్పటి వరకు పెన్షన్ రాని వాళ్ళకి పెన్షన్ ఇప్పిస్తా, అలాగే కాలనీలో అన్ని సీసీ రోడ్డులు వేయిస్తా అని తెలియజేసారు. వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మండల జడ్పీటీసీ వంగూరి లక్ష్మాయ్య స్థానిక కౌన్సిలర్ బొజ్జ శంకరయ్య గారు గ్రామ శాఖ అధ్యక్షులు గురిజా వెంకన్న 16 వార్డ్ కౌన్సిలర్ అశ్విని భాస్కర్ గౌడ్ గారు 13 వార్డ్ ఇంచార్జ్ గుమ్మల నాగి రెడ్డి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో కాంగ్రెస్ గడప గడపకు ప్రచారం



పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని 14,15,20,25 డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారికి మద్దతుగా నిర్వహిస్తున్న ప్రచారానికి ముఖ్య అతిథిగా గడప గడప ప్రచారం లో పాల్గొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. వారు ప్రజా పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు అనుగుణంగా నిరంతరం ప్రజల శ్రేయస్సు కై పనిచేసే కాంగ్రెస్ పార్టీకిఓటు వేసి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది

## భువనగిరి సభలో అమిత్ షా విమర్శలు

**భువనగిరి,మే9(ఆర్ఎన్ఎ):** రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీలు.. మోదీ గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలివని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ ఏం చెబుతారో దానిని తప్పకుండా చేస్తారని, రాహుల్ ఇచ్చిన గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ అమలు కాలేదు. వారికి ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం ఇవ్వలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ అందించలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ నెరవేర్చదు. ఆ పార్టీ 70 ఏళ్లుగా అయోధ్య విషయాన్ని పక్కన పెట్టిందని విమర్శించారు. నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ మధ్య జరుగుతున్న ఎన్నికలివి. కుటుంబ అభివృద్ధి- దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి మధ్య ఎన్నికలు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా మొత్తం 400 లోక్‌సభ స్థానాలు సాధిస్తాం. తెలంగాణలో గత ఎన్నికల్లో 4 లోక్‌సభ సీట్లు గెలిచాం. ఈసారి 10కి పైగా గెలుస్తాం. రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్కోర్‌తో దేశంలో 400 సీట్లకు మార్గం సుగమం అవుతుంది. అబద్దాలతో ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని అన్నారు. మోదీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని అవాస్తవాలు చెబుతున్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు నష్టం వాటిల్లుతుంది. వాటిని రద్దు చేసి మరింత పటిష్టంగా ఉన్న రిజర్వేషన్లను అమలు చేస్తామని అన్నారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌లో త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేశాం. ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని మోదీ పరిసమాప్తం చేశారు. దేశాన్ని సురక్షితంగా ఉంచారు. కాంగ్రెస్, భారాస, మజ్లిస్ మధ్య త్రికోణ బంధం ఉంది. మూడు పార్టీలు హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహించవు. రద్దు చేసిన ట్రిపుల్ తలాక్‌ను పునరుద్ధరించేందుకు యత్నిస్తున్నారు. భువనగిరి టెక్స్‌టైల్ పరిశ్రమల కోసం మోదీ కృషి చేశారు. రూ.1500 కోట్లతో జాతీయ టెక్స్‌టైల్ విధానం అమల్లోకి తెచ్చాం. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు జాతీయ రహదారి నిర్మించాం. బీబీ నగర్ ఎయిమ్స్ నిర్మించి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వే లైన్ల ఆధునికీకరణ చేపట్టాం. కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వే స్టేషన్ నిర్మిస్తున్నాం. భారాస ప్రభుత్వ హయాంలో కుటుంబం మాత్రమే బాగుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఏటీఎంగా వాడుకుంటోంది అని అమిత్‌షా విమర్శించారు. ఎన్నికల్లో
బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ముగిసిన పట్టబద్ర ఎమ్మెల్సీ నామినేషన్లు

బీఆర్ఎస్ నుంచి జనగామ ఎమ్మెల్యేగా గెలవడంతో ఎమ్మెల్సీ పదవికి డిసెంబరు 9న రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఈసీ ఈ స్థానానికి షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఈ ఉప ఎన్నికకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డిలు పోటీలో ఉన్నారు. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలుపెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. గతంలో ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేసి, రెండో స్థానంలో నిలిచారు. ప్రైవేట్ టీచర్లు, టీచర్ల సంఘాలు, యువజన సంఘాలతో అభ్యర్థులు చర్చలు చేస్తూ, తమకు మద్దతివ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.

# పద్మవిభూషణుడు మన చిరంజీవి

అవార్డును చిరంజీవికి అందించారు. చిరంజీవితో పాటుగా పలువురు పద్మ అవార్డులు అందుకున్నారు. కళారంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ, కుమారుడు రామ్ చరణ్, కోడలు ఉపాసన పాల్గొన్నారు. ఈ ఏడాది కేంద్రం ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ పురస్కారాలు ప్రకటించింది. 1978లో సినీ కెరీర్ ప్రారంభించిన చిరంజీవి స్వయం కృషితో అలుపెరగకుండా సినిమాలు చేస్తూ..ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. సినిమాలే కాకుండా సామాజికంగా ఎన్నో సేవలు చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చిరంజీవిని పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. ఇక చిరు సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆయన విశ్వంభర మూవీతో ప్రేక్షకులను పలకరించనున్నారు. బింబిసార ఫేమ్ వశిష్ట ఈ చిత్ర దర్శకుడు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరంజీవికి జోడీగా త్రిష నటిస్తుంది. ఈషా చావ్లా, సురభి వంటి యంగ్ హీరోయిన్స్ సైతం జాయిన్ అయ్యారు. వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయనున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. 2024 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే! వారిలో 67 మందికి ఏప్రిల్ 22వ తేదీన పద్మ అవార్డుల్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయగా.. మిగిలిన 65 మందికి గురువారం సాయంత్రం ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉపరాష్ట్రపతి, పలువు కేంద్రమంత్రులతో పాటు అధికారులు హాజరయ్యారు. వివిధ రంగాల్లో విశేష కృషి సేవలందించిన వారిని పద్మ భూషణ్, పద్మ విభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను అందించారు. అసాధారణమైన విశిష్ట సేవకు పద్మవిభూషణ్, ఉన్నత స్థాయి విశిష్ట సేవలకు పద్మభూషణ్, విశిష్ట సేవలకు పద్మశ్రీ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవార్డు గ్రహీతల్లో 30 మంది మహిళలు ఉండటం విశేషం. మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ అవార్డు అందుకోవడంతో పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అక్కినేని నాగేశ్వర్‌రావు తర్వాత టాలీవుడ్‌లో ఈ అవార్డు అందుకోనున్న రెండవ నటుడు చిరంజీవి కావడం విశేషం. ఈ స్పెషల్ ఈవెంట్ మెగా అభిమానులందరికీ ప్రత్యేకమని చెప్పవచ్చు. ఈ సందర్భంగా అనేక మంది సినీ ప్రముఖులతోపాటు పలువురు అభిమానులు కూడా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# నాలుగో విడత ఎన్నికలకు సమీపిస్తున్న గడువు

పలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈనెల 13 న ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. అయితే వీటన్నింటిలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలను ఎంతో సున్నితమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ విషయంలో ఎన్నికల యంత్రాంగం అంతా ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మే 13న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ముందు 48 గంటలు ఎంతో కీలకమైనవన్నారు. 24 గంటలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని.. హింసకు ఏ మాత్రం అవకాశం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. ప్రత్యేకించి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితంచేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. నాలుగో దశ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అత్యంత సునిశితమైన రాష్ట్రంగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రత్యేకించి కొన్ని జిల్లాలు సమస్యాత్మకంమైనవిగా గుర్తించడమైందని, ముఖ్యంగా ప్రత్యేక పరిశీలకులు ఆయా జిల్లాలో తరచుగా పర్యటిస్తూ ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తమకు నేరుగా తెలియపర్చాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో తిరిగి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు, వడగాల్పులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఏమాత్రము ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# రాజ్యాంగం రద్దు కుట్రలపైనే మా పోరాటం

మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి రాజ్యాంగం అందించారు. ఎంతో గొప్పదైన మన రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు చెబుతున్నారు. అందుకే ప్రభుత్వరంగ సంస్థలను విక్రయిస్తున్నారు. రాజ్యాంగంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని, దాన్ని అడ్డుకుని తీరుతామని రాహుల్‌గాంధీ అన్నారు. రాజ్యాంగం అనేది భారతీయుల ఆత్మ అని...అలాంటి రాజ్యాంగాన్ని బీజేపీ నేతలు మార్చుతామని అంటున్నారని చెప్పారు. రిజర్వేషన్లను రద్దు చేసేందుకే ప్రభుత్వరంగ సంస్థలను విక్రయిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పైన ఉందని చెప్పారు. మోదీ పదేళ్ల పాలనలో 20మంది బడా వ్యాపారులను బిలియనీర్లను చేశారని విమర్శించారు రాహుల్. మోదీ గత పదేళ్లుగా దేశ సంపదనంతా అంబానీ, అదానీల చేతిలో పెట్టారన్నారు. మోదీ గత పదేళ్లుగా దేశ సంపదనంతా అంబానీ, అదానీల చేతిలో పెట్టారు. వారికి రూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారు.

# మోడీజీ మీ ఇడి,సిబిఐలు ఏం చేస్తున్నాయి

నుకుంటున్నా. గడచిన ఐదేండ్లుగా అదానీ, అంబానీలపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్.. ఎన్నికల ప్రక్రియ మొదలు కాగానే ఎందుకు మౌనం దాల్చిందో స్పష్టం చేయాలి. అదానీ, అంబానీ నుంచి ఎన్ని టెంపో లోడ్ల ధనం ముట్టింది..? ఏం ఒప్పందం కుదిరింది..? రాత్రికి రాత్రే అంబానీ, అదానీలపై ఆరోపణలు ఆగిపోయాయి' అని ప్రధాని మోదీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదిగా స్పందించారు. అదేవిధంగా నోట్ల రద్దు విఫల ప్రయత్నమని ప్రధాని మోదీ భావిస్తున్నారా అంటూ ప్రశ్నించారు.

# మోదీ పాలన వల్ల ప్రమాదంలో రాజ్యాంగం

కట్టుకున్నారని మండిపడ్డారు. రాజ్యాంగం సంక్షోభంలో పడే సమయంలో ఇందిరాగాంధీ మెదక్ నుంచి పోటీ చేశారని గుర్తుచేశారు. ఇందిరా మనమడు, సోనియా కొడుకు రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడడానికి తెలంగాణ గడ్డపైకి వచ్చి యుద్ధం ప్రకటించారని అన్నారు. తెలంగాణ బిడ్డలు రాహుల్ గాంధీ వైపు నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు కాపాడే పోరాటంలో మనమంతా రాహుల్‌తో కలిసి నడవాలి. 15 సెకన్ల సమయం ఇస్తే ముస్లింలను తుదముట్టిస్తామని బీజేపీ ఎంపీ అంటోంది. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు మత సామరస్యం పెంపొందించాం కాబట్టే వేల కోట్ల పెట్టుబడులు హైదారాబాద్‌కి వచ్చాయి. మతాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని బీజేపీ చేస్తున్న ప్రయత్నం తిప్పికొట్టాలి. విశ్వనగరంలో బీజేపీ విషం చిమ్ముతోంది. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి మనం చేయలేదా? మనకా వీళ్ళు హిందుత్వం నేర్పేది?.అక్షింతలు పంపి ఓట్ల బిచ్చం ఎత్తుకునేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోంది. బీజేపీ మత ఉచ్చులో పడకండి.15 సెకన్లలో ముస్లింలను తుదముట్టిస్తామని చెప్పిన బీజేపీ ఎంపీ పై అమిత్ షా, మోదీ స్టాండ్ ఏంటో చెప్పాలి. మోదీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చాడు అని రేవంత్‌రెడ్డి మాస్ సెటైర్లు విసిరారు.

### బూటకపు హామీలతో

# గద్దెనెక్కిన కాంగ్రెస్

పూడికలు తీసే క్రేన్లు వస్తున్నాయని.. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వచ్చినయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకాలం ఉన్న కరెంటు ఎక్కడికిపోయిందని ప్రశ్నించారు. రెప్పపాటు కూడా పోకుండా తొమ్మిదేండ్లు కరెంటు ఇచ్చామని.. ఇప్పుడు ఎటు పోయిందని నిలదీశారు. మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడికి పోయినయని ప్రశ్నించారు. మళ్లీ బిందెలు పట్టుకుని పోవడం, ట్యాంకర్లు రావడం, చూస్తుంటే నాకే కండ్లల్లకు నీళ్లు వస్తున్నాయి.. ఇవన్నీ చూస్తుంటే చాలా బాధ కలగుతుందని భావోద్వేగానికి గురయ్యారు. కరెంటు ఎక్కడికిపోయింది.. మంచినీళ్లు ఎక్కడికి పోయినయ్.. ఇదేం దుస్థితి. ఏం దౌర్భాగ్యం.. ఈ పరిస్థితి ఎందుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగైదు నెలల్లోనే ఇంత ఆగమాగం ఎందుకు అవుతున్నామనేది ఆలోచించాలని ప్రజలకు సూచించారు. రైతుబంధు కింద 15వేలు ఇస్తామని నమ్మబలికి.. ఉన్న 10 వేలు ఇవ్వకుండా దాన్ని కూడా కింద మీద చేసి పరిస్థితి చేస్తున్నారని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత ఎమ్మెల్యేలు ఇచ్చిన కల్యాణ లక్ష్మీ వస్తుంది తప్ప.. కొత్త చెక్కులు ఇవ్వడం లేదన్నారు. 'మునుపు గరీబోళ్లకు రోగమో, నొప్పి వస్తే ఎమ్మెల్యే దగ్గరికి పోతే సీఎంఆర్ఎఫ్ చెక్కులు వచ్చేవి. ఇవాళ ఒక్క సీఎంఆర్ఎఫ్ చెక్కు కూడా ఇస్తలేరు. రేషన్ కార్డుల మీద సన్నబియ్యం ఇస్తామని చెప్పింద్రు.. సన్న బియ్యం ఇవ్వట్లేదు. ఏ ఒక్క వాగ్దానం కూడా కాలేదు. అయ్యే పరిస్థితి కూడా లేదు.' అని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఈ ప్రభుత్వం ఉంటదో.. ఊడుతదో.. ఏం జరుగుతదో తెలియదని అన్నారు.ఎమోషనల్ డ్రామాతో పదేళ్లుగా మోదీ నేతృత్వంలోని కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఫూల్స్ చేస్తుందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆయన కరీంనగర్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. 'ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్టీలు మీ ముందున్నయ్. ఇందులో దేశాన్ని పాలిస్తున్న భారతీయ జనతా పార్టీ మీ ముందున్నది. ఒక్కటే మాట మనవి చేస్తున్న. పదేళ్లనాడు ఈ దేశానికి ప్రధానిమంత్రి అయ్యిండు. దగ్గర దగ్గర 150 హామీలు ఇచ్చిండు. ఏ ఒక్క హామీ అన్న నెరవేర్చిండా? సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ ఏమన్నా అయ్యిందా? దేశ్‌కా సత్యనాశ్ అయ్యింది. అచ్చేదిన్ రాలేదు కానీ.. సచ్చేదిన్ వచ్చినయ్. పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరల పెరిగినయ్. పేదలు బతకలేని పరిస్థితి వచ్చింది తప్ప అచ్చేదిన్ రాలేదు. వికసిత్ భారత్ కాలేదు కానీ.. విఫల భారత్ అయ్యింది' అంటూ మండిపడ్డారు.దండంపెట్టి చెబుతున్నా ఆలోచించండి.. మాట్లాడితే పాకిస్తాన్‌ను చూపించాలి. పాకిస్తాన్ చిన్న దేశం. ఒక్క జాపట్ కొడితే 25 ఏళ్లు మన తెరువురాదు. వాణ్ణి చూపించి.. ఓ డ్రామా చేసి.. ఎమోషనల్ డ్రామా చేసి మనల్ని పది సంవత్సరాలు ఫూల్స్ చేస్తున్నరు. అందరూ దయచేసి ఆలోచన చేయాలి. ముఖ్యంగా యువకులు, విద్యావంతులు, మేథావులు, కరీంనగర్ పట్టణంలో, ఈ ప్రాంతంలో ఉన్న రచయితలకు దండంపెట్టి చెబుతున్న.. మోదీ చేసే ఎమోషనల్ బ్లాక్ మెయిల్ క్యారీ అయితే.. ఈ దేశం ఇప్పటికే సర్వనాశనం అయ్యింది. మోదీకన్నా ముందున్న 14 మంది ప్రధానమంత్రులు కేవలం 55లక్షల కోట్ల అప్పు చేస్తే రూ.105లక్షల కోట్ల అప్పు చేసిండు. రూపాయి విలువ పడింది. ఎగుమతులు భారత్ నుంచి నిలిచిపోయాయి. దిగుమతులు భారీగా పెరిగాయి. విదేశీ మారకద్రవ్యం నిలువ తగ్గిపోయినయ్. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఒక్కటీ చేయలేదు. ఏ ఒక్క వర్గానికి దళితులు, గిరిజనులకో, మహిళలకో, పేదలకో, మైనారిటీలకో.. రైతులకో మేలు జరుగలేదు' అని ఆరోపించారు.ఢిల్లీలో ధర్నా చేస్తే 750 మంది రైతులను మోదీ పొట్టనపట్టుకున్నడు. యూపీలో ఎన్నికలుంటే అదే రైతులకు క్షమాపణలు వేడుకొని.. గద్దెనెక్కిండు. ఆయనకు అప్పుడు బిరుదు ఇచ్చారు. మాఫీకా సౌదాగర్ అని చెప్పి. ఈ రకంగా ఆయనకు ఓట్లు అక్కర ఉన్నప్పుడు.. డ్రామాలు, వేషాలు కట్టి ప్రజల మధ్య చీలికలు తెచ్చి.. మతవిద్వేషాలు పెంచి.. ఒకరకమైన ద్వేషపూరిత వాతావరణం నింపుతరు తప్ప బీజేపీ ఎజెండాలో పేదల మాటల ఉండదు. కార్పొరేట్ల కోసం రూ.15లక్షల కోట్ల ప్రజల సొమ్మును బ్యాంకు రుణాలను ఆయన అబ్బసొత్తులా మాఫీ చేసిండు కానీ.. రైతులకు రూపాయి ఇవ్వలేదు. ఎవ్వరికీ మేలు జరుగలేదు. అన్నీ వట్టి డైలాగులు.. డబ్బాలో రాళ్లువేసి ఊపినట్లుగా లొడలొడ ఊపుడు తప్ప ఏ ఒక్కమాట నిజం కాలేదు.

దయచేసి నా మాటను ఆషామాషీగా తీసుకోకుండా మేధావులు, విజ్ఞులు ఆలోచించాలని కోరుతున్నా'నన్నారు కేసీఆర్. దమ్ముంటే చేయగలిగిందే చెప్పాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హితవు పలికారు. రైతుబంధు ఇస్తానని ఎన్నికలప్పుడు చెప్లేదని.. కానీ రైతులకు కావాలని తర్వాత చేశామని చెప్పారు. వడ్లు తడిసిపోయినా కొన్నామని.. రైతు చనిపోతే 5 లక్షల బీమా ఇచ్చామని చెప్పారు. కానీ ఇవాళ దాన్ని కూడా ఊడగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదెకరాలు దాటినోళ్లకు రైతుబంధు ఇవ్వనని రేవంత్ రెడ్డి అంటున్నారని.. ఆరెకరాలు, ఏడెకరాలు ఉన్నోడు ఏం పాపం చేసింద్రు అని ప్రశ్నించారు. పొలం దున్నినోళ్లకే రైతుబంధు ఇస్తారంట.. వాళ్లను ఎట్ల గుర్తుపడతావని అడిగారు. రైతుబంధు కావాలంటే మళ్లీ అధికారుల దగ్గరకు పోవాలి.. దున్నినట్టు సర్టిఫికెట్ అడగాలి.. దాని కోసం లంచం ఇవ్వాలి.. అంటే రైతుబందు మొత్తం గోల్‌మాల్ చేసే కుట్రకు ప్రభుత్వం తెరలేపుతుందని మండిపడ్డారు. ' యాదవుల కోసం గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేపల పంపిణీ పెట్టినం.. అప్పుడు కాంగ్రెస్ నేతలు మమ్మల్ని ఎగతాళి చేసింద్రు.. కానీ యాదవ సోదరులకు ఎంత మేలు జరిగింది? మత్స్యకారులకు ఎంత మేలు జరిగింది? మేం గొల్ల, యాదవ సోదరులకు రెండు లక్షలు ఇస్తామని చెప్పి గొర్రెల పంపిణీ బంద్ చేసింద్రు. తక్షణమే డీఏ ఇస్తామని ఉద్యోగులకు చెప్పారు.. నాలుగో డీఏ వచ్చింది తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. ఇటు ఉద్యోగులను, విద్యార్థులను, రైతులను, యాదవులను, మత్స్యకారులను, దళిత వర్గాల ప్రజలను అందర్నీ మోసం చేసింద్రు. విద్యార్థులకు గత 5 నెలల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు. 20 లక్షల విదేశీ విద్య నిధి పెడితే స్కాలర్‌షిప్‌లు ఆపేసింద్రు. పూర్తి నిష్క్రియపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది' అని కేసీఆర్ అన్నారు. పైగా రాహుల్‌గాంధీ వచ్చి ప్రతి మహిళకు రూ.2500 ఇస్తున్నామని చెబుతున్నారు. రాహుల్ గాంధీ మాత్రమే కాదు.. కాంగ్రెస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు అల్కా లాంబా కూడా ఇదే చెబుతుంది. నారీ శక్తి మీటింగ్ పెట్టి రూ.2500 ఇస్తున్నామని చెబుతుందని తెలిపారు. ఇప్పటికీ మహిళలకు ఒక్క రూపాయి రాలేదు.. వచ్చే పరిస్థితి కూడా లేదని అన్నారు. ఎన్నికల ముందు బెల్ట్ షాపులు రద్దు చేస్తామని చెప్పారని కేసీఆర్ గుర్తు చేశారు. బెల్ట్ షాపులు రద్దు చేయలేదు కానీ మద్యం అమ్మకాలు మాత్రం పెరిగాయని అన్నారు. ముస్లిం మైనార్టీలను కూడా మోసం చేశారని ధ్వజమెత్తారు. కాబట్టి మంచివాళ్లకు ఓటేస్తే మంచి జరుగుతుంది.. మంచి పార్టీ గెలిస్తే మంచి జరుగుతుందని విజ్ఞతతో ఆలోచించాలని సూచించారు. ఉద్యమ కార్యకర్త వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. తన దగ్గర ఉన్న సర్వేల ప్రకారం వినోద్‌కుమార్ ఇప్పటికే 8 శాతం ముందంజలో ఉన్నారని చెప్పారు. వినోద్‌కుమార్ గెలుపు ఇప్పటికే ఖాయమైందని చెప్పారు. ఈ నెల 13వ తేదీ వరకు ఇదే ఆవేశంతో ఉండి.. వినోద్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఐదు నెలల్లోనే రేవంత్ సర్కార్‌పై వ్యతిరేకత

## బిఆర్ఎస్ ఎన్నారై కో ఆర్డినేటర్ మహేశ్ బిగాల

**హైదరాబాద్,మే9:** అధికారం చేపట్టిన ఐదు నెలల్లోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తెలంగాణ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బీఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేశ్ బిగాల పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ విభాగం ప్రతినిధులు అనిల్‌కూర్మాచలం, తదితరులతో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ చేపట్టిన బస్సుయాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల్లో భయం మొదలై బీఆర్ఎస్ పై కొందరు పనిగట్టుకొని విషప్రచారం మొదలుపెట్టారన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ ఎంపీ అభ్యర్థుల కోసం ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని, తెలంగాణ ఎన్ఆర్ఐలు కేసీఆర్ వెంటే ఉన్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకొంటోందని, కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనని ఆయన వెల్లడించారు.

# పదేళ్లపాటు దోచుకున్న బిఆర్ఎస్

## ఆరుగ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్

## ప్రచారంలో బిజెపి నేత కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,మే9:** రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్ దోచుకుంటే.. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేసినా వృథానేనని అన్నారు. ఎందుకంటే కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ ప్రభుత్వమే అని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని సమర్థంగా ముందుకు తసీఉకుని వెళ్లగల సమర్థ నాయకుడు మోదీ అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా తనను ఆశీర్వదించాలని, మోదీని మరోసారి ప్రధానిగా గెలిపించాలని ఆయన కోరారు. గురువారం నాంపల్లి నియోజకవర్గంలో ఆయన ప్రచారం నిర్వహించారు. జైన్‌మందిర్ తాళ్లగడ్డ వద్ద ప్రారంభమైన ప్రచార యాత్ర శారదనగర్, నవోదయకాలనీ, హుడాకాలనీ, శ్రీరామ్‌నగర్, రేతిబౌలి, మిలాన్ టాకీస్, కుమ్మరవాడి మీదుగా ఇందిరానగర్, బోయగూడ కమాన్, బజార్‌ఘాట్, గోకుల్ నగర్, గోల్కొండ హోటల్, పెన్షన్ ఆఫీస్, శ్రీరామ్‌టెంపుల్, హైమద్‌నగర్ వరకు సాగింది. యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ శాతాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించాల్సిందే

## అఖిలపక్ష సమావేశంలో నేతల పిలుపు

## రామసహాయం గెలుపునకు కృషి



**ఖమ్మం,మే9:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు గల్లంతు చేయాలని అఖిలపక్ష పార్టీలు కోరాయి. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చాయి. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, తుమ్మల యుగంధర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పొంగులేటి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన గురించి మన వాళ్ళు చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 140 రోజుల్లో చేసిన హామీలు మన వాళ్ళు చెప్పారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మన నెత్తి మీద రూ.7 లక్షల కోట్ల అప్పు వేశారన్నారు. బీజేపీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఉన్న ఉద్యోగాలు పీకేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు అమ్మేస్తున్నారన్నారు. కొవిడ్ సమయంలో వ్యాక్సిన్ ఇవ్వకుండా డప్పు కొట్టమని చెప్పారని రఘురాం రెడ్డి అన్నారు. రెండు పార్టీలను పక్కకు పెట్టాలని.. రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉందన్నారు. జిల్లాలో ముగ్గురు శక్తివంతమైన నాయకులు ఉన్నారన్నారు. ఖమ్మం జిల్లాకు సేవ చేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని.. 5 ఏళ్లు మీతోనే ఉంటానని రఘురాం రెడ్డి తెలిపారు.

# కూకట్‌పల్లి ప్రాంతంలో తనిఖీల్లో 22 లక్షల నగదు స్వాధీనం

**హైదరాబాద్,మే9:** ఎన్నికల నేపథ్యంలో భాగంగా బాచుపల్లి ఎస్ఓటీ, బాలానగర్ పోలీసులు సంయుక్తంగా వాహనాలను తనిఖీలు చేపట్టారు. కూకట్‌పల్లి పరిసరాల్లో చేపట్టిన తనిఖీల్లో రూ. 22 లక్షలను పోలీసులు గురువారం పట్టుకున్నారు. బాచుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ శ్రీకృష్ణనగర్‌కాలనీకి చెందిన పి.అఖిల్, బోడుప్పల్ బుద్ధానగర్‌కు చెందిన శశికిరణ్‌లు తెలంగాణ గోల్డ్ బయ్యర్స్‌లో మార్కెటింగ్ చేస్తుంటారు. గురువారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా రెండు ద్విచక్ర వాహనాల్లో రూ. 22 లక్షలు లభించాయి. నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు వారి వద్ద లేకపోవడంతో పోలీసులు ఆ డబ్బుని స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# కరెంట్ కోతలపై ..కాంగ్రెస్ కోతలు

## ఇన్వర్టర్లు సిద్ధం చేసుకోవాలంటూ కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్,మే9:** రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియడం లేదు. ఎండలు మండిపోతుండటంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతన్న వేళ ఎడాపెడా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. రాష్ట్రంలో డిమాండ్‌కు సరిపోయినం తగా విద్యుత్ సరఫరా అవుతుందని కాంగ్రెస్ సర్కార్ చెబుతున్నప్పటికీ కరెంటు కోతలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు.

# మోడీని వెన్నాడుతున్న కాంగ్రెస్ భయం !

ప్రధాని మోదీ ప్రచారం ఇప్పుడంతా కాంగ్రెస్‌ను విమర్శించడానికే సరిపోయింది. కేవలం కాంగ్రెస్ బూచిని చూపి బిజెపికి ఓటేయాలని ఆయన ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రచారంలో స్పష్టం చేశారు. మరోవైపు ప్రధాని మోదీలో ఒకవోట కాంగ్రెస్ భయం వెన్నాడుతున్నట్లుగా కనిపించింది. ఆయన ప్రచారంలో గాంభీర్యత, ఆత్మవిశ్వాసం కానరావడంలేదు. పదేళ్లుగా దేశాన్ని గాడిన పెట్టినట్లు పలు సందర్భాల్లో ప్రకటించారు. 20కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసినట్లుగా చెప్పుకున్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించామని చెప్పుకున్నారు. దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ తలెత్తుకునేలా చేశామని అన్నారు. ఇలా అనేక విషయాలు చెబుతూనే కాంగ్రెస్ వస్తే..అంటూ పేలవ ప్రసంగాలు చేస్తున్నారు. ఇన్ని చేసినా ప్రజలు మోడీని నమ్ముడం లేదా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. అందుకే ఆయన విపక్షాలను, కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ద్వారా ప్రచారం కొనసాగించారు. కాంగ్రెస్ వస్తే జరిగే అనర్థాలను ప్రకటించడం తప్ప..తన పదేళ్ల పాలనా కాలంలో గట్టిగా ఇలా సాధించామని చెప్పలేకపోయారు. దీనిని బట్టి మోడీలో ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ప్రసంగం కూడా చప్పగా సాగింది. ప్రజల్లో ఉత్తేజం కలగడం లేదు. ఇప్పటికే మూడుదశల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. నాలుగోదశ మే 13న జరుగనుంది. అందులో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో బిజెపికి చెప్పుకోదగ్గ బలం లేదు. గత పదేళ్లలో ఈ రాష్ట్రాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఈ క్రమంలో దేశ సార్వత్రిక ఎన్నికల సమరంలో గెలిచేదెవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. గతంలో 2004లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ ఎన్నికల ముందు భారత్ వెలిగిపోతోందన్న నినాదం ఎత్తుకుంది. ఎన్నికల తరవాత కాంగ్రెస్ వెలిగింది. పదేళ్ల అధికారంలో కొనసాగింది. ఇప్పుడు పదేళ్ల మోడీ అధికారంలో ఉన్నారు. కేవలం మోడీ నేతృత్వంలోని బిజెపి మాత్రమే అధికారంలో ఉంది.

పదేళ్లుగా మోడీ ఎంత చెబితే అంత. ఏది నిర్ణయిస్తే అదే శాసనం. ఏ నిర్ణయాలపైనా చర్చలు లేవు. పార్లమెంటులో అయితే అస్సలు చర్చ లేదు. ఈ క్రమంలో మోడీ ముందే కాంగ్రెస్‌కు అధికారం వస్తుందని వాసన పసిగట్టారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఆయన చేస్తున్న ప్రసంగాల తీరు దీనిని బలపరుస్తోంది. అందుకే కేంద్రంలో అధికారం చేపట్టేదెవరు.. అన్న చర్చ సాగుతోంది. మళ్లీ మోడీ వస్తాడన్న ధీమా ప్రజల్లో కూడా కానరావడం లేదు. ఇప్పటికే మూడు విడతల్లో సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనేదానిపైనా ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది. మొదటి మూడు విడతల్లో పోలింగ్ తక్కువ నమోదైంది. బీజేపీకి ఈ మూడు విడతల్లో ఎదురుదెబ్బ తగిలిందని ఇండియా కూటమి బలంగా విశ్వసిస్తోంది. ఎన్డీయే బలం గతంకంటే పెరిగింది.. ఇండియా కూటమికి గతంలో వచ్చిన సీట్లు రావంటూ బీజేపీ చెప్పుకుంటోంది. ఈ క్రమంలో మొదటి మూడు విడతల్లో ఎవరిది



అధిపత్యం అనే విషయంలో భిన్నమైన అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ఈ మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలుచుకోగలిగితేనే కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని, రానున్న నాలుగు విడతల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ మినహా మిగతా చోట్ల ఇండియా కూటమికి ఎక్కువ మొత్తంలో సీట్లు గెలిచే అవకాశం లేనట్లు తెలుస్తోంది. మొదటి మూడు విడతల్లోనే కర్ణాటక, తమిళనాడు, కేరళలోని అన్ని స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ మూడు రాష్ట్రాల్లో కలిపి 87 స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి పక్షాలు ఎక్కువ సీట్లు గెలవగా.. ఎన్డీయే కూటమి కర్ణాటకలో మాత్రమే ప్రభావం చూపించింది. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక, తమిళనాడు, కేరళ లోని మొత్తం స్థానాలతో పాటు మహారాష్ట్రలో 48 స్థానాలకు గానూ 24 స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 112 స్థానాల్లో ఇండియా కూటమి కనీసం వంద స్థానాలకుపైగా గెలుచుకో గలుగుతుందని అంచనా వేస్తున్నారు. కేరళ, తమిళనాడులో కలిపి 59 స్థానాల్లో క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. మూడు విడతల్లో కలిపి దాదాపు 150 సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి మరో నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో 100 నుంచి 120 స్థానాలు గెలుచుకుంటే అధికారంలోకి రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మరో నాలుగు విడతల్లో ఎక్కువ సీట్లు సంపాదించాలని భావిస్తున్నారు. అందుకే కాంగ్రెస్‌పై ప్రత్యక్ష దాడికి దిగారు. దానిని వంశపారంపర్య పార్టీగా, దేశంలో అన్ని అవలక్షణాలకు కారణంగా చెబుతూ ప్రజలను హెచ్చరిస్తున్నారు. అయోధ్యలో రామమందిరం తీర్పును తిరగతోడుతారంటూ హెచ్చరిస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లు వస్తాయని కూడా హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, అస్సాం, ఉత్తరాఖండ్, యూపీలో బీజేపీ బలంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో 127 స్థానాలు ఉన్నాయి. వీటిలో వందకు పైగా గెలుస్తామని ఎన్డీయే నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమిళనాడులో ఎన్డీయే కూటమి 5 నుంచి 10 సీట్లు సాధిస్తుందని, కర్ణాటకలో 15కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేస్తోంది.

తరువాత నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో కనీసం 150 స్థానాల్లో గెలిచినా అధికారానికి ఢోకా లేదని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. నాలుగు, ఐదు, ఆరు, ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, తెలంగాణలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోనే 54 స్థానాలు ఉన్నాయి. ఆంధప్రదేశ్‌లో 25 స్థానాలు ఉండగా.. ఇక్కడ టీడీపీతో కలిసి బీజేపీ పోటీచేస్తోంది. ఎన్డీయే కూటమికి ఏపీలో ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతుండగా డబుల్ డిజిట్ సాధిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నా.. కనీసం 6 నుంచి 7 స్థానాలు తప్పకుండా సాధిస్తామని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ లెక్కల ప్రకారం తక్కువలో తక్కువ తమకు 270 నుంచి 300 ఈజీగా వస్తాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో చివరి నాలుగు విడతల్లో ఎక్కువ స్థానాలు సాధించడమే లక్ష్యంగా మోడీ ప్రచారం సాగుతోంది. అయితే చేసిన అభివృద్ధిని గట్టిగా చెప్పలేని దైన్యంలో ఉన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా ఆయన ప్రచారం సాగుతోంది. ఇది దేనికి సంకేతమన్నది జూన్ 4న ఫలితాలను బట్టి వెల్లడి అవుతుంది.

# పెరుగుతున్న ఎండలతో తగ్గుతున్న ఆసక్తి

**- ఓటేసేందుకు ముందుకు రాని జనం**

**- గత మూడు పర్యాయాల్లో తగ్గిన ఓటింగ్ శాతం - హోరాహోరీగా ప్రచారం చేస్తున్నా కానరాని ఉత్సాహం**

**న్యూఢిల్లీ,మే9:** దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి హోరాహోరీగా పోరాడుతున్నాయి. గెలుపు తమదంటే తమదని రెండు వర్గాలు గట్టిగా చెబుతున్నాయి. అందుకు తగ్గట్లుగానే ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రచారం జోరు సాగిస్తున్నాయి. అయితే ప్రజల్లో మాత్రం ఎన్నికల పట్ల నిరాసక్తత కనిపిస్తోంది. ఎవరికి ఓటేస్తే ఏమిటన్న భావన వస్తోంది. గత మూడు పర్యాయాలు జరిగిన పోలింగ్ సరళి చూస్తే ఓటింగ్ శాతం తగ్గిందని చెప్పవచ్చు. తగ్గిన ఓటింగ్ అంటే ఓటర్లలో ఉదాసీనత కనిపిస్తున్నదని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని కాంగ్రెస్ చెబుతుండగా ఎండల కారణంగానే ఓటింగ్ శాతం తగ్గింది తప్ప మరొక కారణం కాదని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్‌లో ఎందరు పాల్గొన్నా అదంతా తమకు అనుకూల ఓటని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. 1952 నుంచి ఎన్నికల ఓట్ల శాతం, వివిధ పార్టీల గెలుపోటములను విశ్లేషిస్తే తక్కువ లేదా ఎక్కువ ఓట్లు పడితే అధికార లేదా విపక్షానికి విజయం తథ్యమనే విధంగా ఫలితాలు కనిపించడం లేదు. ఎన్నికల సెఫాలజిస్టులు మాత్రం తగ్గిన ఓటింగ్ శాతం అధికార పార్టీలకు వ్యతిరేకంగా మారే అవకాశాలే ఎక్కువని చెబుతున్నారు. దీనితో ప్రధానంగా పోటీ పడే రెండు ప్రధాన కూటముల్లో తక్కువ ఓటింగ్ భయాం దోళనలు నెలకొన్నాయి. అయినా రెండు కూటములు తమదే విజయమంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. దీనిపై వాదోపవాదాలు ఎలా వున్నా 50 డిగ్రీలకు పైగా వాతావరణం పెరిగితే ప్రజలు బయటికి వచ్చి క్యూలో నిలబడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఓటింగ్ సమయం ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 5 గం. దాకా ఉంది. ఉదయం 8 దాటితే ఎండలు ప్రజలను వణికిస్తున్నాయి. దీనికి తోడు వడగాడ్పులు అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. మరోవైపు కరంటు కోతలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కల్పించే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఎన్నికలు జరిపి ఇప్పుడు ఓటింగ్ శాతం తగ్గిందనో, పెరిగిందనో చర్చించడం సరైనది కాదని రాజకీయ పండితులు అంటున్నారు. తెలంగాణలో ఎన్నికల సంఘం కాస్త జాగ్రత్త పడి పోలింగ్ సమయాన్ని 6 గంటల దాకా పొడిగించమని అడగడం, కేంద్ర ఎన్నికల సంఘం అంగీకరించడం జరిగింది. నిజానికి దేశవ్యాప్తంగా సాయంత్రి 7 గంటల వరకు ఓటింగ్ పొడిస్తేనే మంచిది. ఇకపోతే ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు కూడా చెబుతున్నాయి. మొదటి రెండు దశల ఎన్నికల్లో ఎండలు 44 డిగ్రీల ఫారెన్ హీట్‌కు పరిమితమైతే మే నెలలో ఇంకా ఎండలు విజృంభించే అవకాశముంది.

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎండలు మే నెలలో 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యం లేదని చెబుతున్నది. మండే ఎండలు, వీచే వడగాడ్పులు ప్రజలను ఇంటికే నిర్బంధం చేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో మునుముందు జరుగబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనేది తీవ్ర చర్చనీయాంశ మైంది. దీనిపై గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి. అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్‌ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు.దేశంలో ఇప్పటిదాకా మూడు దఫాలుగా జరిగిన సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజక వర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు. మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది. దీనితో దేశవ్యాప్తంగా తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి మోదం, ఎవరికి ఖేదం అనే విషయమై పార్టీల్లో, పరిశీలకుల్లో భిన్న రీతుల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి రెండు దశల ఎన్నికలే ముగిశాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 70 శాతం పైగా ఓట్లు పడినప్పుడు బిజెపి 302 లోక్‌సభ సీట్లతో ఘన విజయం సాధించింది. ఈ దఫా ఓటింగ్ శాతం తగ్గడంతో ఓటర్ల నిరాసక్తత నెగటివ్ ఓటును సూచిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతుండగా, ఓటింగ్ తగ్గినా , పెరిగినా తమదే మూడోసారి విజయమని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో పోలీసుల విస్తృత తనిఖీ

**- భారీగా నగదు, నగలు, మద్యం పట్టివేత - లారీలో తరలిస్తున్న రూ.8.40 కోట్లు స్వాధీనం**

**విజయవాడ/హైదరాబాద్,మే9:** తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేళ పోలీసుల విస్తృత తనిఖీల్లో భారీగా నగదు, అక్రమ మద్యం, బంగారం పట్టుబడుతోంది. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసిన పోలీసులు సోదాలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ జిల్లాలో తనిఖీల్లో భాగంగా బుధవారం రాత్రి భారీగా నగదు పట్టుబడింది. జగ్గయ్యపేట మండలం గరికపాడు చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా.. ఓ లారీలో రూ.8.40 కోట్లు సీజ్ చేశారు. హైదరాబాద్ నుంచి గుంటూరుకు నగదు తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు.. ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో సొమ్ము స్వాధీనం చేసుకున్నారు. డబ్బు తరలిస్తోన్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. దీనిపై విచారణ చేస్తున్నారు. అటు, ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామలో భారీగా మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణ శివారు డీవీఆర్ కాలనీ వద్ద గురువారం తెల్లవారుజామున అక్రమంగా రవాణా చేస్తోన్న 3 వేల గోవా మద్యం సీసాలను సీజ్ చేశారు. ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు.. వీటి విలువ రూ.లక్షల్లో ఉంటుందని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు మద్యం సీసాలు తీసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఆటోని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నటు పోలీసులు తెలిపారు. తెలంగాణలోనూ పోలీసుల విస్తృత తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడుతోంది. హైదరాబాద్ లో సైబరాబాద్ ఎస్ వోటీ పోలీసులు భారీగా డబ్బు, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేసిన పోలీసులు.. అనుమానాస్పదంగా ఉన్న 2 యాక్టివా వాహనాలను పట్టుకున్నారు. లెక్కల్లో చూపని రూ.22 లక్షలు సీజ్ చేశారు. అలాగే, మేడ్చల్ పట్టణంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా.. 5 సీల్డ్ బాక్సుల్లో దాదాపు రూ.25 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అటు, కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్ దేవ్ హాస్పిటల్ సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా.. 4 కేజీల బంగారం, 4 కేజీల వెండి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.2.66 కోట్ల పైచిలుకు ఉంటుందని అధికారులు అంచనా వేసున్నారు.అలాగే, కాలేజీ బ్యాగులో తరలిస్తోన్న దాదాపు రూ.53 లక్షల నగదును సైతం పోలీసులు సీజ్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం పోలీసులు కూకట్పల్లిలోని వసంత్ నగర్ బస్ స్టాప్ అనుమానాస్పదంగా రెండు హీరో ప్యాషన్ ప్రో బైక్‌ల పై వచ్చిన వ్యక్తులను పట్టుకుని వారిని సోదా చేయగా.. కాలేజీ బ్యాగ్‌లో రూ.53,37,500 లభ్యమయ్యాయి.

## నగరంలో మొదలైన ఇంటింటి ప్రచారం

**జాబితా ముందేసుకుని కలుస్తున్న నేతలు**

**ఓటర్ల వివరాలను రాబట్టి ఓటేయాలని దండాలు**

**హైదరాబాద్,మే9:** ఈనెల 13న లోక్‌సభ పోలింగ్ ఉండడంతో అన్ని పార్టీలు ఓటర్ల వేటలో పడ్డాయి. ప్రధానంగా కాంగ్రెస్, బిజెపిలు బృందాలను ఏర్పాటు చేసి వార్డుల వారీగా వివరాలు సేకరిస్తున్నారు. పోల్ చిట్టీలు అందచేస్తున్నారు. పనిలోపనిగా ఓట్లు వేయమని కోరుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఇంటింటి ప్రచారం మొదలయ్యిందనే చెప్పలి. ఎండకాక ముందే ఉదయమే గుంపుగా కొందరు ఇల్లకు వెళ్లి తలుపులు తడుతున్నారు. ఈ క్రమంలో ఓటరు జాబితా ప్రకారం ఇంటింటికెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. జాబితా ప్రకారం చిరునామాలో ఓటర్లు ఉన్నారా.. లేరా ? అని ఆరా తీస్తున్నారు. ఒకవేళ ఇల్లు మారితే ఎక్కడుంటున్నారు ? వారి చిరునామా, ఫోన్ నంబర్లు సేకరిస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గడంతో ఈసారి మరింత పోలింగ్ పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సొంతిళ్లలో ఉన్న ఓటర్లతో ఇబ్బంది లేకున్నా తరచూ ఇళ్లు మారే వారి అడ్రస్సులు తెలుసుకోవడం కత్తిమీద సాములా మారుతోందని నాయకులు అంటున్నారు. ఓటరు జాబితా ప్రకారం ఆయా ఇంటిలో పేరు ఉండి.. ఓటరు లేకపోతే అతని కోసం వివరాలు సేకరిస్తున్నారు. ఎక్కువగా కిరాయిదారుల విషయంలో ఓటరు దొరకడం కొంత కష్టంగా మారింది. కిరాయిదారులు తరచూ ఇళ్లు మారుతుండడంలో ఓటరు జాబితా ప్రకారం సూచించిన చిరునామాలో ఉండడం లేదు. దీంతో వారి కోసం కార్యకర్తలు ఇంటి యజమానులు, చుట్టుపక్కల వారి దగ్గర సమాచారం సేకరిస్తున్నారు. వారు ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లి వారిని కలుస్తున్నారు. పోలింగ్ రోజున తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఓటరు అన్వేషణలో బీజేపీ కొంచెం ముందుంది. గ్రేటర్‌లో నాలుగు లోక్‌సభ నియోజక వర్గాలుండగా, 24 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ బూత్‌లను విడదీసి.. ఒక్కొక్కరికీ రెండు లేదా మూడు పోలింగ్ బాధ్యతలు అప్పగిస్తున్నారు. పోలింగ్ బూత్ ఇన్ చార్జితోపాటు ఇద్దరు, ముగ్గురు కార్యకర్తలు ఇంటింటికి వెళుతున్నారు. ఓటరు జాబితా పట్టుకుని..తాము పార్టీ నుంచి వచ్చామని, వివరాలు సేకరిస్తున్నట్లు ముందుగానే ఆయా కుటుంబాలకు చెబుతున్నారు. ఓటరు, అతని కుటుంబ సభ్యులు ఉంటే జాబితాలో 'టిక్' చేసుకుంటున్నారు. లేనివారి గురించి ఆరా తీస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటికి వెళ్లి ఓటరు సమాచారం సేకరించడం వల్ల పోలింగ్ నాడు ఓటర్లను సులువుగా గుర్తించడానికి వీలుంటుందని నాయకులు అంచనా వేస్తున్నారు. ఇంటింటికి వెళ్లిన పోలింగ్ బూత్ ఇన్ చార్జి లేకపోతే, అతని వెంట వెళ్లిన కార్యకర్తలకు పోలింగ్ నాడు ఏజెంట్‌గా నియమించనున్నారు. దీంతో ఇంటింటికి వెళ్లి తయారు చేసిన జాబితాను పోలింగ్ బూత్ ఏజెంట్‌కు ఇస్తారు. ఆయా చిరునామాలో ఓటరు వివరాలపై ముందుగానే సదరు ఏజెంట్‌కు అవగాహన ఉండడం వల్ల ఒకరి ఓటును మరొకొరు వేయడానికి ఏజెంట్ నిరోధించడానికి అవకాశముందని అంటున్నారు.

## నిస్వార్థ సమర యోధుడు..గోపాలకృష్ణ గోఖలే !



**న్యూఢిల్లీ,మే9:** దేశం కోసం ప్రాణాల్ని సైతం లెక్క చేయకుండా ఉద్యమాలకి ఊపిరి పోసిన ఎందరో సమరయోధుల్లో గోపాల కృష్ణ గోఖలే ఒకరు. నేటి తరంలో చాలామంది ఈ పేరు కూడా విని ఉండరు. కానీ, ఆయన నాయకత్వ పటిమ గురించి ఒక్కసారి చదివితే ఖచ్చితంగా మర్చిపోరు. జాతిపితగా నేటికీ అందరి మన్ననలు పొందుతున్న మహాత్మ గాంధీజీ గోఖలేని తన గురువుగా అభివర్ణించారంటే గోఖలే వ్యక్తిత్వం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు.. మే9 మహానుభావుడి జన్మదినం సందర్భంగా ఆయన గురించి చరిత్ర చెప్పిన కొన్ని నిజాలు తెలుసుకుందాం..1866 మే 9వ తేదీన ఓ సాధారణ బ్రాహ్మణుల కుటుంబంలో జన్మించారు గోఖలే. ఆయన స్వగ్రామం మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా గుహాగర్ తాలూకా కొట్లాక్ గ్రామం. ఆస్థిపాస్తులు పెద్దగా లేకపోయినా అప్పట్లోనే గోఖలేకి ఆంగ్ల విద్యని చెప్పించారు ఆయన తల్లితండ్రులు. దేశంలో మొట్టమొదట ఆంగ్ల విద్యని అభ్యసించిన భారతీయుల్లో గోఖలే ఒకరు. ఆయన చదువుల్లో రాణించి ఆంగ్ల భాషపై పట్టు సంపాదించడంతో బ్రిటిష్ ప్రభుత్వ ఉద్యోగిగా నియమితుడయ్యాడు. నేర్చుకున్న విద్య ఆయన ఆలోచనల్లో కొత్త ఒరవడిని తీసుకొచ్చింది. రాజకీయాలలో పాల్గొనటానికి నమ్మకస్తుడైన వ్యక్తి కోసం ఎదురు చూస్తున్న జస్టిస్ మహాదేవ్ రానడేకి గోఖలే పరిచయమయ్యాడు. గోఖలేకి రాజకీయాల పట్ల ఉన్న ఆసక్తి, పట్టుదల గమనించిన రానడే గోఖలేని శిష్యుడిగా చేసుకున్నాడు.రానడే స్థాపించిన 'పూనా సార్వజనిక్' సభ నిర్వహించే పత్రికా సంపాదకుడిగా గోఖలేకి బాధ్యతలు అప్పగించి చిన్న వయసులోనే రాజకీయ జీవితానికి నాంది పలికారు. విద్య ద్వారానే భారతీయులు అభివృద్ధి చెందగలరని అభిప్రాయపడి జనాలను చైతన్యపరచడం మొదలు పెట్టాడు. 1904లో నౌరోజీ పిలుపునిచ్చిన స్వపరిపాలనకు మద్దతుగా గోఖలే తన గొంతు కలిపాడు. వాడవాడలా తిరుగుతూ తన ఉపన్యాసాలతో ప్రజలను చైతన్య వంతులుగా చేశాడు. నౌరోజీ విదేశాలకు వెళ్ళి అక్కడి ప్రభుత్వాలకు భారతదేశ గోడు వినిపించేలా చేసేవాడు. దేశంలో గోఖలే, విదేశాల్లో నౌరోజీ ఎంతో కృషి చేసి, సభలు జరిగిన ప్రతులను ప్రభుత్వానికి అందేలా చేసేవారు.వీరి ఇరువురి వాణి విద్యావంతుల్ని ప్రభావితం చేసింది కానీ, చదువులేని వారికి చేరేది కాదు. బ్రిటీష్ ప్రభుత్వ కమిషన్‌లో మాట్లాడే అర్హత సంపాదించుకున్నాడు. ఒక గొప్ప సామాజిక, సాంఘిక, రాజకీయవేత్తగా ఆయన పోరాడి, చివరికి ఆయన జీవితం రాజకీయ చదరంగంలోనే ముగిసింది. 1915వ సంవత్సరంలో ఫిబ్రవరి 19న గోఖలే తన తుదిశ్వాస విడిచారు. దేశం కోసం ధైర్యంగా, నిజాయితీగా ముందడుగు వేసిన మహానుభావుడిని స్మరించుకోవడం భారతీయులుగా మన కనీస ధర్మం.

## మోడీజీ మీ ఇడి,సిబిఐలు ఏం చేస్తున్నాయి

**విమర్శలపై కెటిఆర్ ట్వీట్**

**హైదరాబాద్,మే9:** అదానీ, అంబానీలు కాంగ్రెస్ పార్టీకి టెంపోల నిండా డబ్బు పంపుతుంటే ప్రధాని మోదీకి అత్యంత ఇష్టమైన ఈడీ, సీబీఐ, ఐటీ ఎందుకు మౌనంగా ఉన్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. వేములవాడలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'తెలంగాణ గడ్డ నుంచి నేను ఒకటి అడగాలనుకుంటున్నా. గడచిన ఐదేండ్లుగా అదానీ, అంబానీలపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్.. ఎన్నికల ప్రక్రియ మొదలు కాగానే ఎందుకు మౌనం దాల్చిందో స్పష్టం చేయాలి. అదానీ, అంబానీ నుంచి ఎన్ని టెంపో లోడ్ల ధనం ముట్టింది..? ఏం ఒప్పందం కుదిరింది..? రాత్రికి రాత్రే అంబానీ, అదానీలపై ఆరోపణలు ఆగిపోయాయి' అని ప్రధాని మోదీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదిగా స్పందించారు. అదేవిధంగా నోట్ల రద్దు విఫల ప్రయత్నమని ప్రధాని మోదీ భావిస్తున్నారా అంటూ ప్రశ్నించారు.

## అమెరికాలో మరో భారత విద్యార్థి అదృశ్యం

**తెలంగాణకు చెందిన రూపేశ్ చంద్ర కోసం గాలింపు**

**న్యూయార్క్,మే9:** అమెరికాలో మరో భారతీయ విద్యార్థి కనిపించకుండా పోయాడు. తెలంగాణకు చెందిన రూపేశ్ చంద్ర చింతకింది షికాగోలో అదృశ్యమయ్యాడు. గత వారం రోజులుగా అతని ఆచూకీ లేదని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. రూపేశ్ ప్రస్తుతం షికాగోలోని విస్కాన్సిన్‌లో ఉన్న కాంకార్డియా యూనివర్సిటీలో మాస్టర్స్ చదువుతున్నాడు. భారత్‌కు చెందిన రూపేశ్ మే 2వ తేదీ నుంచి కన్పించడంలేదని తెలిసి కాన్సులేట్ ఆందోళన చెందుతున్నది. అతడి ఆచూకీ కోసం పోలీసులు, ప్రవాస భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. త్వరలోనే అతని జాడ తెలుస్తుందని ఆశిస్తున్నామని షికాగోలోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా తెలిపింది.

# థైరాయిడ్ సమస్యకు పరిష్కారముందా

ఆధునిక జీవన విధానంలో ఎదురయ్యే వివిధ రకాల సమస్యల్లో అతి ముఖ్యమైంది థైరాయిడ్. థైరాయిడ్ కారణంగా చాలారకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. ఎందుకంటే శరీరంలోని వివిధ రకాల పనుల్ని నియంత్రించేది థైరాయిడ్ నే. అందుకే థైరాయడ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మనిషి శరీరంలో అంతర్గతంగా ఏదైనా సమస్య తలెత్తిందంటే అది ఏదో ఒక రూపంలో బయటపడుతుంటుంది. అంటే తరచూ మనకు ఎదురయ్యే జ్వరాలు, వివిధ రకాల నొప్పులు, అలసట, నీరసం వంటివి సాధారణంగా వచ్చేవి కావు. శరీరంలో అంతర్గతంగా సమస్య తలెత్తితే కన్పించే లక్షణాలే. ఆ లక్షణాల్ని బట్టి సమస్య ఏంటనేది గుర్తించగలిగితే సకాలంలో చికిత్స సాధ్యమౌతుంది. అదే విధంగా థైరాయిడ్ సమస్యను కూడా సకాలంలో గుర్తించగలగాలి. థైరాయిడ్ అనేది ఓ గ్రంధి. మనిషి శరీరంలో మెడ భాగంలో లోపల సీతాకోకచిలుక ఆకారంలో ఉంటుంది. మనిషి శరీరానికి అవసరమైన హార్మోన్ల విడుదల ఈ గ్రంధి చేసే పని. ఈ గ్రంథిలో సమస్య ఏర్పడితే హార్మోన్ల విడుదలపై ప్రభావం పడి..వివిధ రకాల సమస్యలు ఏర్పడతాయి.సాధారణంగా థైరాయిడ్ సమస్య ఉంటే శరీరం పనితీరు కూడా ప్రభావితమౌతుంది. ఆహారపు అలవాట్లను క్రమబద్ధీకరించుకుంటే థైరాయిడ్ గ్రంథిలో తలెత్తే సమస్యను సరిచేయవచ్చు. అంటే థైరాయిడ్ సమస్యను దూరం చేయవచ్చు. థైరాయిడ్ సమస్య నుంచి గట్టెక్కేందుకు ఏయే పదార్థాలు తీసుకోవాలో, ఏవి తీసుకోకూడదో తెలుసుకుందాం.. యాపిల్‌లో ఉండే పెక్టిన్ అనే ఫైబర్ థైరాయిడ్ హార్మోన్‌ను సమతుల్యం చేయడంలో దోహదపడుతుంది. రోజూ యాపిల్ తినడం వల్ల థైరాయిడ్ సమస్య తగ్గుతుంది. థైరాయిడ్ సమస్యకు చెక్ చెప్పాలంటే మరో అద్భుతమైన ఆహారం బ్రౌన్ రైస్. ఇందులో ఆరోగ్యానికి అవసరమైన సెలేనియం, జింక్, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. డ్రై ఫ్రూట్స్ కూడా థైరాయిడ్ సమస్యకు మంచి పరిష్కారం. బాదం, వాల్ నట్స్, బ్రెజిల్ నట్స్ వంటివి వారంలో కనీసం 4-5 సార్లు తీసుకుంటే థైరాయిడ్ వంటి సమస్యల్ని దూరం చేయవచ్చు. పెరుగులో ఉండే ప్రో బయోటిక్స్ ప్రేవుల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అదే సమయంలో థైరాయిడ్ సమస్యను నియంత్రించడంలో ఉపయోగపడతాయి. కాలిఫ్లవర్, బ్రోకలి, అరటి వంటి




క్రూసిఫెరోస్ కూరగాయలకు థైరాయిడ్ రోగులు దూరంగా ఉండాలి. ఇవి థైరాయిడ్ సమస్యను మరింత పెంచుతాయి. అందుకే మీ డైట్‌లో ఇవి లేకుండా చూసుకోవాలి. గ్లూటెన్ అనేది థైరాయిడ్ సమస్యను పెంచుతుంది. అందుకే గ్లూటెన్ ఉండే పదార్ధాలను డైట్‌కు దూరంగా ఉంచడం మంచిది. రోజూ నిర్ణీత సమయంలో వ్యాయామం చేయడమే కాకుండా ఒత్తిడి లేని జీవనశైలిని అలవర్చుకోవాలి.

## అల్లం టీ వల్ల ఇన్ని ఉపయోగాలా.!



చాలా మందికి ఉదయాన్నే వేడివేడిటీ గొంతులో పడితే కానీ మనసు ఊరుకోదు.. ఉత్సాహంగా కూడా పనిచేస్తారు కూడా.. దీనిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, మెగ్నీషియం, మినరల్స్ శరీరానికిఎంతో మేలు చేస్తాయి. ప్రయాణాలలో కడప తిప్పే వారికి వాంతులు అయ్యే వారికి ఈ అల్లం టీ చాలా బాగా ఉపశమనం కలిగిస్తుంది. కడుపుబ్బరం గ్యాస్ సమస్యలతో ఇబ్బంది పడేవారు కి కూడా ఈ అల్లం టీ చాలా మంచిది. ముఖ్యంగా మహిళలు పీరియడ్స్ సమయంలో ఎదుర్కొనే సమస్యలకు అల్లం టీ దివ్య ఔషధముల పనిచేస్తుంది. అప్పుడు వచ్చిన నొప్పిదూరం అవుతుంది.. దీనిని రోజు తాగితే మరీ మంచిది. 40,ఏళ్లు దాటిన వ్యక్తులకు నడుము నొప్పి కీళ్ల నొప్పులు వస్తుంటాయి. అలాంటి వారు కూడా అల్లం టీ తాగవచ్చు. జలుబు, జ్వరం ఉన్నవారు అల్లం టీ తాగాలి. మెరుగైన రక్తప్ర ప్రసరణకు అల్లం టీ బాగా పనిచేస్తుంది. శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. శరీరం ఒత్తిడికి గురి అయినప్పుడు మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ ను దూరం చేసి గుండె సంబంధిత సమస్యలు రాకుండా నివారిస్తుంది. సీజనల్ వ్యాధులకు అల్లం టీ తో చెక్ పెట్టవచ్చు. జలుబు, ఒళ్ళు నొప్పులు, జ్వరం వంటి సమస్యలకు అల్లం టీ అద్భుతంగా పనిచేస్తుంది. అధిక బరువును తగ్గించే శక్తి కూడా అల్లం టీ కి ఉంది. దూరం చేసి గుండె సంబంధిత సమస్యలు రాకుండా నివారిస్తుంది. మానసిక ప్రశాంతత కోసం అల్లం టీ ని తీసుకుంటే ఉపయోగముంటుంది%ొ% దీంతో కూరలకు చక్కని రుచి వస్తుంది. అయితే రుచికే కాదు.. ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందించడంలోనూ అల్లం ఎంతగానో ఉపయోగపడుతుంది. అల్లం లేకుండా మనం తయారు చేసే కూరలు తక్కువ ఉంటాయి. ఓన్లీ కర్రీస్ లో వేసుకోవడమే కాకుండా మనం అల్లం కషాయం తీసుకోవడం అట్లాగే పౌడర్ ఎక్కడైనా యూస్ చేయడం టీలోఅల్లం యూస్ చేయడం ఇలా రకరకాల ఫామ్స్ లో మనం అల్లం యూస్ చేసుకుంటూ ఉంటాము. ఏ రకంగా వాడినా సరే అల్లంకి చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. ఆ వర్క్ అవుట్ చేసినప్పుడు వచ్చే మజిలిస్ పెయిన్స్ నుంచి రికవరీ రావడానికి కూడా అల్లం అనేది రెగ్యులర్గా డైట్ లో ఆడ్ చేసుకుంటే మంచిది.రోజు వేడినీటిలో అల్లం నిమ్మరసం తేనె మిశ్రమాలు కలిపి తీసుకున్న ఫలితం ఉంటుంది. తేనలో కొన్ని అల్లం రసం చుక్కల్ని వేసి ఓ మిశ్రమంగా కలిపి తీసుకుంటే జలుబు దగ్గు, నుంచి ఉపశమనం కలుగుతుంది.మహిళలు అల్లం టీ తాగితే ఉత్తమం. అలాగే రోగ నిరోధక శక్తి కూడా అల్లం టీతో పెరుగుతుంది. అల్లం మంచి యాంటీ ఆక్సిడెంట్ గా పని చేస్తుంది. చల్లని వాతావరణంలో తీసుకోవడం వల్ల శరీరంలో వేడి కలుగుతుంది..

## వేప రసం తాగడం ఎన్ని లాభాలో



ఆరోగ్య ప్రధాయినిగా వేప చెట్టును పరిగణిస్తూ ఉంటారు. ఎందుకంటే వేపాకులు, బెరడు, వేప పువ్వు, వేప నూనె ఇలా వేప చెట్టుకు సంబంధించిన ప్రతి ఒక్కటి కూడా వివిధ రోగాలకు మెడిసిన్ గా పనిచేస్తూ ఉంటుంది. అలాగే చాలామంది ఆయుర్వేదంలో కూడా వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తూ ఉంటారు. అయితే చర్మవ్యాధులు అజీర్తి, జుట్టు సమస్యలు, దంత సమస్యలు ఇలా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలకు వేపచెట్టు చాలా ప్రధాన ఆధారం. అయితే ప్రతిరోజు వేపరసం తాగడం వలన ఎన్నో రోగాలు పరారవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వేప ఆకులలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. కాబట్టి ప్రతి రోజు ఉదయాన్నే లేచి కాళీ కడుపుతో వేపరసాన్ని తాగడం వలన కడుపులోని మలినాలు అన్ని తొలగిపోతాయి. ఇంకా మలబద్ధకం సమస్య కూడా తగ్గిపోతుంది. ఇక పేగులకు ఏమైనా ఇన్ఫెక్షన్ ఉన్నా కూడా వాటిని వేప నివారిస్తుంది. అంతేకాకుండా ఆ వివిధ రకాల క్యాన్సర్ రోగాల బారిన పడకుండా కూడా చూస్తుంది. అయితే ఇది గ్యాస్, ఉబ్బరం లాంటి సమస్యలను కూడా తగ్గించి జీర్ణశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా ఇది రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతుంది.ఇక శరీరంలోని టాక్సిన్ లను బయటకు పంపించడంలో కూడా చాలా సహాయపడుతుంది. ఇక నోటి ఆరోగ్యాన్ని కూడా ఇది కాపాడుతుంది. అయితే నోటి దుర్వాసన, నోటి పుండ్లు లాంటి సమస్యలను దూరం చేయడానికి వేప పుల్లతో పళ్ళు తోమడం చాలా మంచిది. ఎందుకంటే ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చర్మం కు కూడా చాలా ఉపయోగపడతాయి. చర్మంపై ఏర్పడే దద్దుర్లు, మొటిమలు లాంటివి ఇవి తగ్గిస్తుంది. ఇక అన్నింటికంటే ముఖ్యంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు వేప రసం చాలా మేలు చేస్తుంది. షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ చేయడానికి ఖాళీ కడుపుతో ఉదయాన్నే వెపరసం తాగడం చాలా మంచిది. ఇది షుగర్ లెవెల్స్ ను నియంత్రిస్తాయి.

# క్యారెట్‌తో క్యాన్సర్ దూరం..


నిత్యం తీసుకునే ఆహారంలో కురగాయలు, పండ్లు మాత్రమే కాక దుంపలు కూడా ఉండాలి. అప్పుడే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది, అన్ని రకాల సమస్యలు దూరంగా ఉంటాయి.పండ్లు, కురగాయల మాదిరిగానే దుంపలు కూడా శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలను కలిగి ఉంటాయి. ఇలాంటి పోషకాలను కలిగి ఉన్న దుంపల్లో క్యారెట్లు ప్రముఖమైనవి. అందుకే ఫిట్‌నెస్ సాధించాలనుకునేవారు పచ్చి క్యారెట్లు లేదా క్యారెట్ జ్యూస్ కూడా తాగుతుంటారు. క్యారెట్ తీసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరతాయి. ఇంతకీ అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. క్యాన్సర్ నిరోధిని: క్యారెట్‌లో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని మెరుగుపరిచి, అన్ని రకాల వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. అంతేకాక ఇందులోని కెరోటినాయిడ్స్, ఆంథోసైనిన్స్ క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేసి ఈ వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మెరుగైన కంటి చూపు: ఎన్నో విటమిన్లను కలిగిన క్యారెట్ కంటి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎ స్థాయిని పెంచి కంటిచూపును మెరుగు పరుస్తుంది.మెరుగైన జీర్ణవ్యవస్థ: క్యారెట్‌ని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కారణంగా ఫలితంగా మలబద్ధకం, అజీర్తి, కడుపు మంట, ఎసిడిటీ వంటి అన్ని రకాల కడుపు సమస్యలు తొలగిపోతాయి.షుగర్ కంట్రోల్: క్యారెట్‌లోని ఫైబర్ జీర్ణసమస్యలనే కాక రక్తంలోని షుగర్ లెవెల్స్‌ను క్రమబద్ధీకరించడంలో కూడా పనిచేస్తుంది. ఈ కారణంగానే డయాబెటీస్ ఉన్నవారు తప్పనిసరిగా క్యారెట్ లేదా క్యారెట్ జ్యూస్ తాగాలని నిపుణులు చెబుతుంటారు. బలమైన ఎముకలు: బోలు ఎముకల సమస్యను తొలగించేందుకు శరీరానికి అవసరమైన విటమిన్ కె, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి అనేక పోషకాలు క్యారెట్



ద్వారా లభిస్తాయి. ఈ పోషకాలు ఎముకలను బలోపేతం చేయడమే కాక వాటి సాంద్రతను కూడా పెంచుతాయి. రక్తహీనత దూరం: చాలా మంది యువతులు, గర్భిణీలకు ఎదురయ్యే సర్వసాధారణ సమస్య రక్తహీనత, అంటే శరీరానికి సరిపడినంత రక్తం లేకపోవడం. ఈ సమస్య ప్రాణాంతక పరిస్థితులకు కూడా దారితీయగలదు. ఈ క్రమంలో రక్తహీనతను దూరం చేసుకునేందుకు క్యారెట్ తీసుకోవచ్చు. క్యారెట్‌లో ఉండే ఐరన్ రక్త కణాల ఉత్పత్తిని మెరుగుపరిచి, రక్తహీనతను దూరం చేస్తుంది.


## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?

చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను



ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్ఫరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్ధం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్ధాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్ధాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

# గ్రౌండ్‌లోనే కేఎల్ రాహుల్‌ను తిట్టిన లక్నో ఓనర్



కేఎల్ రాహుల్‌పై సంజీవ్ మండిపడినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఏమిటో స్పష్టంగా తెలియకపోయినా.. దీనికి సంబంధించిన వీడియో మాత్రం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోను గమనించిన నెటిజన్లు మాత్రం వీరిద్దరి మధ్య గొడవలు జరిగాయని అంటున్నారు. మరోవైపు ఇలా పబ్లిక్ గా అందరి ముందు కేఎల్ రాహుల్ ను అవమానించడం తగదని అభిమానులు లక్నో ఓనర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో లక్నో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు మాత్రమే చేసింది. కెప్టెన్ రాహుల్ 33 బంతుల్లో 29 పరుగులు చేశాడు. ఆయుష్ బదోని 30 బంతుల్లో

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో బుధవారం ( మే09) జరిగిన మ్యాచ్‌లో ఎల్ఎస్‌జీ బౌలర్లపై విరుచుకుపడిన ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్లు కేవలం 9.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 167 పరుగులు చేసి తమ జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు. ఈ గెలుపు పాట్ కమిన్స్ టీమ్ కు పెద్ద ప్లస్ పాయింట్ గా మారింది. అదే సమయంలో కేఎల్ రాహుల్ జట్టు ప్లే ఆఫ్ కలలపై నీళ్లు చల్లింది. ఇదిలా ఉంటే హైదరాబాద్– లక్నో మ్యాచ్ ముగిసిన తర్వాత ఉప్పల్ స్టేడియంలో ఒక షాకింగ్ సంఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ చేతిలో దారుణ ఓటమితో లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకా సహనం కోల్పోయాడు. జట్టు ఆటతీరుపై గ్రౌండ్‌లోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా కెప్టెన్

55, నికోలస్ పూరన్ 26 బంతుల్లో 48 పరుగులు చేశారు. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన ఎస్ ఆర్ హెచ్ కు ఓపెనర్లు మెరుపు శుభారంభం అందించారు. ట్రావిస్ హెడ్ 30 బంతుల్లో 89 పరుగులు, అభిషేక్ శర్మ 28 బంతుల్లో 75 పరుగులు చేయడంతో హైదరాబాద్ 9.4 ఓవర్లలో మరో 62 బంతులు మిగిలి ఉండగానే స్కోరును ఛేదించింది. ఈ విజయంతో, %ూ=ు% ఆడిన 12 మ్యాచ్‌లలో ఏడు విజయాలు, ఐదు పరాజయాలతో 14 పాయింట్లు సంపాదించి మూడవ స్థానానికి ఎగబాకింది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ 12 మ్యాచ్‌లు ఆడి కేవలం 12 పాయింట్లతో పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ప్లే–ఆఫ్‌లకు అర్హత సాధించడానికి వారు తమ రెండు మ్యాచ్‌లను గెలవాలి. అలాగే రన్ రేట్ కూడా భారీగా మెరుగుపడాలి. %ూూ+% ఇప్పటివరకు ఆడిన రెండు సీజన్‌లలో ప్లేఆఫ్‌లకు చేరుకుంది. 2022 2023 సీజన్లలో ఎలిమినేటర్ మ్యాచుల్లో ఆ జట్టు ఓడిపోయింది.

# భజ్‌రంగ్ పూనియాపై సస్పెన్షన్ వేటు!

భారత స్టార్ రెజ్లర్, టోక్యో ఒలింపిక్ కాంస్య పతక విజేత భజరంగ్ పూనియాపై సస్పెన్షన్ వేటు పడింది. అంతర్జాతీయ రెజ్లింగ్ సంస్థ (యూడబ్ల్యూడబ్ల్యూ) పూనియాపై సస్పెన్షన్ వేటు వేసింది. డోప్ పరీక్షకు నిరాకరించినందుకు ఇప్పటికే జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ (నాడా) తాత్కాలికంగా సస్పెండ్ చేసిన పూనియాపై తాజాగా యూడబ్ల్యూడబ్ల్యూ చర్యలు తీసుకుంది. పూనియాపై యూడబ్ల్యూడబ్ల్యూ ఏడాది నిషేధం విధించింది. 2024 చివరి వరకూ అతడు ఎలాంటి పోటీల్లో పాల్గొనకూడదు. దాంతో ప్యారిస్ ఒలింపిక్స్‌లో పతకం గెలవాలనుకున్న అతడి కల చెదిరింది. డోప్ టెస్ట్‌కు నిరాకరించాడన్న కారణంగా భజ్‌రంగ్ పూనియాను ఏప్రిల్ 23న నాడా సస్పెండ్ చేసింది. ఈ సస్పెన్షన్‌పై పూనియా ఆ సమయంలోనే స్పందించాడు. తాను శాంపిల్ ఇవ్వడానికి నిరాకరించలదని, శాంపిల్ తీసుకునేందుకు నాడా అధికారులు గడువు ముగిసిన కిట్‌ను ఉప్పగించినందుకు వివరణ అడిగానని తెలిపాడు. ఇక యూడబ్ల్యూడబ్ల్యూ సస్పెన్షన్ గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని తాజాగా పేర్కొన్నాడు. పూనియా స్టేట్‌మెంట్‌పై స్పందించిన యూడబ్ల్యూడబ్ల్యూ.. సస్పెండ్ చేస్తున్న విషయాన్ని కారణాలతో సహా అతని ప్రొఫైల్‌లో పేర్కొన్నామని చెప్పింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యంతో మెరిసిన భజ్‌రంగ్ పూనియా.. ప్యారిస్ ఒలింపిక్స్‌లోనూ పతకం గెలుస్తాడని అంతా అనుకున్నారు. ఒలింపిక్స్ కోసం అతడు సన్నద్ధమయ్యాడు. విదేశాల్లో శిక్షణ కోసం పూనియాకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) రూ. 9 లక్షలు మంజూరు చేసింది. ఇంతలోనే యూడబ్ల్యూడబ్ల్యూ షాక్ ఇచ్చింది. ఈ పరిణామంతో పూనియా కల చెదిరింది.

# రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్‌ను వీడటం పక్కా!

ఐపీఎల్ 2024లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా ముంబై ఇండియన్స్ నిలిచింది. ఇప్పటివరకు ఆడిన 12 మ్యాచ్‌లలో 4 విజయాలు, 8 ఓటములతో అధికారికంగా ఎలిమినేట్ అయింది. ఐదుసార్లు ఐపీఎల్ ట్రోఫీ అందించిన రోహిత్ శర్మపై వేటు వేసి.. హార్దిక్ పాండ్యాకు బాధ్యతలు అప్పగించినందుకు ముంబై మేనేజ్మెంట్ భారీ మూల్యమే చెల్లించుకుంది.

ఈ సీజన్‌లో కేవలం బ్యాటర్‌గానే బరిలోకి దిగుతున్న రోహిత్.. పరుగులు చేస్తున్నా భారీ స్కోర్లు మాత్రం చేయడం లేదు. ఈ క్రమంలో వచ్చే ఏడాది ముంబై జట్టుకు హిట్‌మ్యాన్ ఆడే అవకాశాలు చాలా తక్కువని అందరూ అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై పాకిస్తాన్ మాజీ పేసర్ వసీమ్ అక్రమ్ స్పందించాడు. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్‌కు రోహిత్ శర్మ ఆడే అవకాశాలు చాలా తక్కువ అని వసీమ్ అక్రమ్ అన్నాడు. స్పోర్ట్స్ కీడాతో వసీమ్ అక్రమ్ మాట్లాడుతూ%ఞ% 'నా మనసులో ఒకటి మెదులుతోంది. రోహిత్ శర్మ వచ్చే సీజన్‌లో ముంబై ఇండియన్స్‌లో ఉండడు. అతడిని కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో చూడాలని నాకు ఉంది. ఓపెనర్‌గా రోహిత్.. కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్, మెంటార్‌గా గౌతమ్ గంభీర్.. ఇలా ఊహించుకుంటేనే చాలా బాగుంది. కోల్‌కతా బలమైన బ్యాటింగ్ లైనప్‌ను కలిగి ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో రోహిత్ బాగా బ్యాటింగ్ చేస్తాడు. అతడు ఆటగాడు అనడంలో సందేహం లేదు. అందుకే కోల్‌కతా తరఫున రోహిత్‌ను చూడాలని ఉంది' అని అన్నాడు.ఐపీఎల్ 2025లో కేకేఆర్ అద్భుతమైన ప్రదర్శన చేస్తోందని వసీమ్ అక్రమ్ ప్రశంసించాడు. 'ఈ సీజన్‌లో కేకేఆర్ అద్భుతమైన ప్రదర్శన చేస్తోంది. గౌతమ్ గంభీర్ మెంటార్‌గా వచ్చిన తర్వాత ఆట మెరుగైంది. మైదానంలో బయట కూర్చుని ఆటగాళ్లతో గౌతీ నిత్యం మాట్లాడతాడు. అయితే ఒక్కసారి మ్యాచ్ ఆరంభం అయితే.. కెప్టెన్‌కే అన్నీ వదిలేస్తాడు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ జట్టును సరైన దారిలో నడపిస్తున్నాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లోనూ వివిధ స్థానాల్లో వస్తూ పరుగులు చేస్తున్నాడు. జట్టు గురించి జాగ్రత్తలు తీసుకోవడానికి గౌతమ్ ఉన్నాడనే భరోసా శ్రేయస్‌కు ఉంది' అని అక్రమ్ చెప్పుకొచ్చాడు.

# కోహ్లినే ఈ తరం అత్యుత్తమ బ్యాటర్

ఈ తరం అత్యుత్తమ బ్యాటర్ 'కింగ్' విరాట్ కోహ్లీనే అని భారత మాజీ స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ పేర్కొన్నాడు. నెట్స్‌లో చాలా తీవ్రంగా శ్రమించడం వలనే.. అందరి కంటే భిన్నంగా రాణించగలుగుతున్నాడన్నాడు. టీ20 ప్రపంచకప్ 2024లో కోహ్లీ కీలక పాత్ర పోషిస్తాడని, పొట్టి టోర్నీని సగర్వంగా ఎత్తుకోవాలనే లక్ష్యంతో ఉన్నాడని యువీ చెప్పాడు. కోహ్లీతో పాటు స్టీవ్ స్మిత్, జో రూట్, కేన్ విలియమ్సన్‌లు ప్రస్తుతం ఉన్న క్రికెటర్లలో అత్యుత్తమ ప్లేయర్స్. ఈ నలుగురిని అందరూ అత్యుత్తమ బ్యాటర్లు అని అంటున్నారు. టీ20 ప్రపంచకప్ 2024 బ్రాండ్ అంబాసిడర్‌గా యువరాజ్ సింగ్‌ను ఐసీసీ నియమించింది. ఈ నేపథ్యంలో ఐసీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో యువీ పలు విషయాలపై స్పందించాడు. 'విరాట్ కోహ్లీ ఈ తరంలో అన్ని రికార్డులను బద్దలు కొడతాడు. ప్రస్తుత తరానికి అన్ని ఫార్మాట్లలో విరాట్ బెస్ట్ బ్యాటర్. కోహ్లీ టీ20 ప్రపంచకప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలనే లక్ష్యంతో ఉన్నాడు. ఇప్పటికే ఓ కప్ గెలిచినా.. దానితో సంతృప్తిగా లేదు' అని యువరాజ్ అన్నాడు. కోహ్లీ 2011 వన్డే ప్రపంచకప్‌ను గెలిచిన విషయం తెలిసిందే. 2012లో తొలిసారి పొట్టి కప్‌లో ఆడిన కోహ్లీకి 2024 కప్ ఆరోది.'విరాట్ కోహ్లీ ఆటను బాగా అర్థం చేసుకుంటాడు. క్రీజ్‌లో చివరి వరకూ ఉన్నాడంటే.. మ్యాచ్‌ను ముగించగలడు. ఒంటరిగానే భారత్‌ను గెలిపించిన సందర్భాలూ ఎన్నో ఉన్నాయి. ఒక్కసారి కుదురుకుంటే ఎలాంటి లక్ష్యాన్నైనా భారత్ ఛేదించినట్లే. ఏ బౌలర్‌పై ఎటాకింగ్ గేమ్ ఆడాలి, ఎవరి బౌలింగ్‌లో సింగిల్స్ తీయాలని అతడికి తెలుసు. ప్రత్యర్థి బౌలింగ్‌ను గౌరవించి.. అవకాశం వచ్చినప్పుడు దూకుడు మొదలెట్టేస్తాడు. ఇప్పుడు కోహ్లీ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్ 2024లో 500కు పైగా స్కోరు చేశాడు. నెట్స్‌లో తీవ్రంగా శ్రమించడం వల్లే అందరికీ భిన్నంగా రాణిస్తున్నాడు' అని యువీ చెప్పుకొచ్చాడు.




# త్వరలో భారత్ మార్కెట్లోకి టెక్నో కమోన్ 30 సిరీస్ ఫోన్లు.. ఇవీ స్పెషిఫికేషన్స్..?!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో కమోన్ 30 సిరీస్ ఫోన్లను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఏయే ఫోన్లను ఆవిష్కరిస్తామన్న సంగతి వెల్లడించలేదు కానీ టెక్నో కమోన్ 30 సిరీస్ ఫోన్లలో టెక్నో కమోన్ 30, టెక్నో కమోన్ 30 5జీ, టెక్నో కమోన్ 30 ప్రో 5జీ, టెక్నో కమోన్ 30 ప్రీమియర్ 5జీ ఫోన్లు ఉంటాయని తెలుస్తున్నది. గత ఫిబ్రవరిలో గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్లను ఆవిష్కరించింది. ఈ నెలాఖరులో మార్కెట్లోకి కమోన్ 30 సిరీస్ ఫోన్లు వస్తాయని 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా ప్రకటించింది. టెక్నో కమోన్ 30 4జీ ఫోన్ మీడియాటెక్ హెలియో జీ99 చిప్ సెట్, టెక్నో కమోన్ 30 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ఎస్వోసీ చిప్ సెట్లతో రానున్నాయి. ఇక టెక్నో కమోన్ 30 ప్రో 5జీ, హై ఎండ్ టెక్నో కమోన్ 30 ప్రీమియర్ 5జీ ఫోన్లు మీడియాటెక్ డైమెన్సిటీ 8200 ఎస్వోసీ చిప్ సెట్లతో వస్తాయి. ఈ ఫోన్లన్నీ 70వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీలతో వస్తాయి.టెక్నో కమోన్ 30 4జీ, టెక్నో కమోన్ 30 5జీ ఫోన్లు డ్యుయల్ రేర్ ఫ్లాష్ యూనిట్లతోపాటు 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2–మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి. టెక్నో కమోన్ 30 ప్రో 5జీ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్, అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్ తోపాటు 50–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 2–మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి.టాప్ హై ఎండ్ టెక్నో కమోన్ 30 ప్రో 5జీ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ మద్దతుతోపాటు 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 50–మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అప్ టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, క్వాడ్ ఫ్లాష్ యూనిట్ తోపాటు 50–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి. నాలుగు ఫోన్లలోనూ సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరాలు ఉంటాయి.

# ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ సిబ్బంది సమ్మె విరమణ.. ఏం జరిగిందంటే..?!

టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (ఏఐఎక్స్) సిబ్బంది సమ్మె విరమించారు. అనారోగ్య కారణాల పేరిట దాదాపు 300 మంది ఉద్యోగులు రెండు రోజులుగా మూకుమ్మడి సెలవులు పెట్టడాన్ని ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది. ఈ విషయమై 25 మంది సిబ్బందిని తొలగిస్తామన్న ఏఐఎక్స్.. మరి కొంత మందికి ఉద్వాసన తప్పదని హెచ్చరికలు జారీ చేయడంతో ఉద్యోగులు తమ ఆందోళన విరమించుకున్నట్లు సమాచారం. దీంతో సిబ్బంది తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటామని, వారిపై నమోదైన కేసులు సమీక్షిస్తామని ఏఐఎక్స్ అంగీకరించినట్లుగా తెలియవచ్చింది.




# న్యూ వర్షన్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లతోపాటు ఈ-త్రీ వీలర్ ఆవిష్కరణకు టీవీఎస్ రెడీ..!

చెన్నై కేంద్రంగా పని చేస్తున్న ఆటోమొబైల్ కంపెనీ 'టీవీఎస్ మోటార్ కంపెనీ' నూతన శ్రేణి టూ వీలర్స్, త్రీ వీలర్స్ ఆవిష్కరించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రత్యేకించి ఎలక్ట్రిక్ స్కూటర్ ఐక్యూబ్ న్యూ వర్షన్లను ఆవిష్కరించనున్నది. ప్రస్తుతం మార్కెట్లో 'ఐక్యూబ్', 'ఐక్యూబ్ ఎస్', 'ఐక్యూబ్ ఎస్టీ' మార్కెట్లో లభిస్తున్నాయి.కొత్తగా ఆవిష్కరించే ఐక్యూబ్ న్యూ వర్షన్ స్కూటర్లలో వేర్వేరు బ్యాటరీ కెపాసిటీ, వేర్వేరు ధరల ఆప్షన్లలో ఉంటాయి. వాటి ఆవిష్కరణకు టీవీఎస్ మోటార్ కంపెనీ ఎటువంటి టైంలైన్ ప్రకటించలేదు. కొత్తగా ప్రదర్శించిన ఎలక్ట్రిక్ త్రీ వీలర్ (ఈ3డబ్ల్యూ).. డెవలప్ మెంట్ అడ్వాన్స్ దశలో ఉందని తెలిపింది. ఈ ఏడాది భారత్ మార్కెట్ తోపాటు పలు దేశాల్లో ఆవిష్కరిస్తామని టీవీఎస్ మోటార్ కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.1100–1200 కోట్లు



పెట్టుబడులు పెట్టాలని ప్రణాళికలు రూపొందించింది. కొత్త ఉత్పత్తుల కోసం సుమారు రూ.1000 కోట్ల నిధులు కేటాయించింది. గతేడాది టీవీఎస్ మోటార్ 'ఎక్స్' ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరించింది. త్వరలో వాటి డెలివరీ ప్రారంభం కానున్నది.

# మెప్పించని బీపీసీఎల్.. తగ్గిన మార్చి నికర లాభం.. ఎందుకంటే..?!

కేంద్ర ప్రభుత్వ రంగ చమురు సంస్థ బీపీసీఎల్ గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికం నికర లాభాలు 35 శాతం తగ్గిపోయాయి. 2022-23 మార్చి త్రైమాసికంలో రూ.6,478 కోట్ల నికర లాభం గడిస్తే, గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం నికర లాభం రూ.4,224 కోట్లకు పరిమితమైంది. మార్కెట్ వర్గాలు బీపీసీఎల్ రూ.5,325 కోట్ల నికర లాభం గడిస్తుందని అంచనా వేశాయి. అయితే 1:1 నిష్పత్తి కింద ప్రతి వాటాదారుడికి బోనస్ ఇవ్వాలని బీపీసీఎల్ నిర్ణయించింది. అంటే ఇప్పటికే ఇన్వెస్టర్లుగా కొనసాగుతున్న వారికి అదనంగా మరో షేర్ కేటాయిస్తారు. బీపీసీఎల్ కంపెనీ ఆదాయం స్వల్పంగా తగ్గి రూ.1.33 లక్షల కోట్ల నుంచి రూ.1.32 లక్షల కోట్లకు పడిపోయింది. ప్రతిపాదిత బోనస్ చెల్లింపునకు జూన్ 22 రికార్డు తేదీగా నిర్ణయించింది.2023–24 ఆర్థిక సంవత్సరంలో బీపీసీఎల్ నికర లాభం రూ.26,673 కోట్లు. 2022–23లో రూ.1,870 కోట్లతో పోలిస్తే పలు రెట్లు ఎక్కువ.



# సరికొత్త కథలతో విజయ్ ప్రయాణం

## లైన్‌లో పెట్టిన మరో మూడు సినిమాలు

సరికొత్త కథలతో ప్రయాణం చేయనున్నారు విజయ్ దేవరకొండ. మొదట్నుంచీ ఆయనది అదే పంథానే. అందుకే యువ కథానాయకుల్లో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్నారు. ఆయన సినీ ప్రయాణం గురించి పొరుగు భాషలు సైతం ఆసక్తిని వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో మరిన్ని కొత్త నేపథ్యాల్ని, కొత్త రకమైన పాత్రల్ని స్పృశిస్తూ సినిమాలు చేయడం కోసం రంగం సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో... స్పై థ్రిల్లర్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ విశాఖపట్నంలో జరుగుతోంది. గురువారం తన పుట్టినరోజుని ఈ సినిమా సెట్లోనే జరుపుకోనున్నారు విజయ్. ఈ సినిమా తర్వాత ఆయన చేయనున్న రెండు సినిమాలు ఇప్పటికే ఖరారయ్యాయి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో... గ్రామీణ నేపథ్యంలో సాగే ఓ యాక్షన్ డ్రామా కథలో నటించనున్నారు విజయ్. దిల్‌రాజు నిర్మాత. దీంతోపాటు మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలో... రాహుల్ సంకృత్యాన్ దర్శకుడిగా ఓ సినిమా చేయనున్నారు. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ కథతో ఈ సినిమా తెరకెక్కనుంది.



విజయ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఈ సినిమాని అధికారికంగా ప్రకటించారు. ఓ స్పై థ్రిల్లర్, ఓ పీరియాడిక్ కథ, గ్రామీణ నేపథ్యంలో సాగే మరో చిత్రం... ఇలా విభిన్నమైన కథలతో సరికొత్త ప్రయాణం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు విజయ్ దేవరకొండ. తొలిచిత్రంతోనే విజయాన్ని అందుకొన్న రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా మూవీ యూనిట్ ఓ పోస్టర్ విడుదల చేసింది. 'కత్తినేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే..' అంటూ రక్తంతో తడిచిన చేయి ఉన్న పోస్టర్‌ను పంచుకుంది. ఈ డైలాగుతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయన్నట్లు తెలుపుతూ 5 భాషల్లో పోస్టర్‌ను విడుదల చేశారు. రూరల్ యాక్షన్ డ్రామాగా ఇది తెరకెక్కనుంది. 'టాక్సీవాలా' , 'శ్యామ్ సింగరాయ్'తో మెప్పించిన రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీస్ ఓ సినిమా నిర్మిస్తోంది. ÷ఎఆ14 వర్కింగ్ టైటిల్‌తో ఓ వీరుడి విగ్రహం ఉన్న పోస్టర్‌ను పంచుకుంటూ ఈ సినిమాను వెల్లడించారు. 1854 నుంచి 1873 మధ్య సాగిన కథగా అర్థమవుతోంది.

## సాయిపల్లవి బర్త్‌డే..విషెస్ చెప్పిన తండేల్ టీమ్




సహజమైన నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తున్న కథానాయిక... సాయిపల్లవి. 'తండేల్'లో బుజ్జితల్లిగా సందడి చేయనుంది. కథానాయకుడు నాగచైతన్య జాలరి పాత్రలో కనిపిస్తే... సాయిపల్లవి ఆయనతో కలిసి అల్లరి చేయనుంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు. ఈ సందర్భంగా బుధవారం 'తండేల్'లోని ఆమె లుక్‌ని విడుదల చేశారు. సాగర తీరాన కూర్చుని నవ్వుతూ ఫోన్‌లో మాట్లాడుతున్న ఆ లుక్ ఎంతో ఆహ్లాదాన్ని పంచుతోంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు ప్రత్యేకంగా ఓ వీడియోని విడుదల చేస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. చందూ మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. బన్నీ వాస్ నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులు. దేవిశ్రీప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్నారు.

# విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి




మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే హీరో హీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ.. ఎమోషన్స్‌తో మిమ్మల్ని షాక్‌కు గురి చేసే ఇంటెన్స్ టేల్ త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో లంకల రత్నగా కనిపించబోతున్నట్టు చేతిలో కత్తిపట్టుకున్న బ్యాక్ లుక్ స్టిల్ ద్వారా తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా బ్యాడ్ సాంగ్ అప్‌డేట్ అందించారు. మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న పోస్టర్.. సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌తో హైప్ పెంచేస్తున్నారు. ఈ మూవీలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి (ఔఠజీ ÷ూఠఱబిబా), అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. విశ్వక్‌సేన్ మరోవైపు ÷ూ10లో కూడా నటిస్తుండగా.. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## 31న విడుదల కానున్న భజే వాయువేగం




యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న చిత్రం 'భజే వాయు వేగం' రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 31న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించగా.. 'హ్యాపీ డేస్' ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వంలో ఈ సినిమాకు అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన టీజర్, లిరికల్ సాంగ్ మంచి స్పందనను రాబట్టుకోవడమే కాకుండా.. సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యేలా చేశాయి. బిగ్ స్క్రీన్స్ మీద ఈ సినిమాను చూడాలనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో ఏర్పడుతోంది. గురువారం ఉదయం 9.09 నిమిషాలకు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'సెట్ అయ్యిందే'ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్‌గా వదిలిన ఈ సాంగ్ ప్రోమోకు శ్రోతలను అలరించిన విషయం తెలిసిందే. తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్య తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రానికి రధన్ సంగీతం అందిస్తున్నారు.

# సికిందర్ ఆఫర్ అందుకున్న రష్మిక



స్టార్ హీరోల సరసన అలరిస్తోన్న రష్మిక తాజాగా మరో క్రేజీ ఆఫర్ అందుకున్నారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ సినిమాలో అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. ఆ విషయాన్ని ఖరారు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'మీరు ఎన్నో రోజులుగా నా సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

మీకోసమే ఈ సర్‌ప్రైజ్. 'సికందర్'తో మీ ముందుకు వస్తున్నాను. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉంది' అని పేర్కొన్నారు. ఇది ఆమె 25వ సినిమా కావడం విశేషం. తమిళ దర్శకుడు ఎ.ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రమే 'సికందర్'. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మొదట కియారా అడ్వాణీ కథానాయికగా ఎంపికైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా రష్మికను తీసుకున్నట్లు టీమ్ పోస్ట్ పెట్టింది. భావోద్వేగాలతో కూడిన యాక్షన్ చిత్రమిదని, సామాజిక అంశం కూడా ఉంటుందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మురుగదాస్ తెలిపారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పుష్ప'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రష్మిక ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కుబేర'లో నటిస్తున్నారు. 'రెయిన్ బో', 'ది గర్ల్‌ఫ్రెండ్' వంటి నాయికా ప్రాధాన్యమున్న సినిమాల్లో మెరవనున్నారు. వీటితో పాటు 'పుష్ప ది రూల్'లో శ్రీవల్లిగా ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ముగ్గురు స్నేహితుల కథే..కృష్ణమ్మ




నటుడు సత్యదేవ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కృష్ణమ్మ' ఈ శుక్రవారం విడుదలవుతోన్న సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సత్యదేవ్ మీడియాతో ముచ్చటించారు.'ఇది ముగ్గురు స్నేహితుల కథ. మంచి జీవితం కోరుకునే ఆ ముగ్గురి కల చెదిరితే వారు ఏం చేశారనేది సినిమా కథాంశం. ఈ సినిమాలో వించిపేట భద్ర అనే క్యారెక్టర్‌లో నటించాను. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఈ రోల్‌ను డిజైన్ చేశారు. ఇందులో లుక్ వేరియేషన్స్ ఉంటాయి, ఆ మేకోవర్ కోసం చాలా కష్టపడ్డాను. సినిమా చూసేటప్పుడు ప్రేక్షకులకు ఈ పాత్రతో ఒక ఎమోషనల్ ట్రావెల్ ఏర్పడుతుంది' అని చెప్పారు.

# ధనుష్ 'రాయన్' ఫస్ట్ సింగిల్ వచ్చేసింది

తమిళ నటుడు ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం రాయన్ సందీప్ కిషన్, మలయాళం నటుడు కాళిదాస్ జయరాం ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మటన్ కొట్టు రాయన్‌గా ధనుష్ లుక్‌తో పాటు సందీప్ కిషన్, కాళిదాస్ జయరాం పోస్టర్‌లు వైరల్ అయ్యాయి. ఇక ఈ సినిమాను జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. అయితే విడుదలకు ఇంకా నెల రోజులు ఉండడంతో ఇప్పటినుంచే ప్రమోషన్స్ షూరు చేసింది రాయన్ టీమ్. ఈ సినిమా నుంచి తాజాగా ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసింది. ఈ మూవీ నుంచి అడంగాత అసురన్ అనే ఫస్ట్ సింగిల్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటను ఎ.ఆర్. రెహమాన్, ధనుష్ కలిసి పాడగా.. ధనుష్ స్వయంగా లిరిక్స్ అందించాడు. రెహమాన్ సంగీతం అందించాడు. ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, విష్ణువిశాల్, దుషారా విజయన్, సెల్వ రాఘవన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాతో పాటు ధనుష్ ప్రస్తుతం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేరా అనే సినిమా చేస్తున్నాడు.




## 150 కోట్ల కలెక్షన్లు చేసిన ఆవేశం

ఈ ఏడాది మోస్ట్ సక్సెస్‌ఫుల్ సినీ ఇండస్ట్రీ ఏదైనా ఉంది అంటే మలయాళం మూవీ ఇండస్ట్రీ అని చెప్పక తప్పదు. జనవరిలో భ్రమయుగంతో బ్లాక్ బస్టర్ అందుకున్న మాలీవుడ్ ఆ తర్వాత 'మంజుమ్మల్ బాయ్స్', 'ప్రేమలు', 'దిగోట్‌లైఫ్' సినిమాలతో ఇండస్ట్రీ హిట్‌లను అందుకుంది. అయితే ఈ సినిమాల అనంతరం వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన మరో చిత్రం 'ఆవేశం'. పుష్ప నటుడు ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ చిత్రం ఏప్రిల్ 11న విడుదలై ఇప్పటివరకు దాదాపు రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. గ్యాంగ్‌స్టర్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రానికి ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహించారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మవిభూషణ్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మెగాస్టార్ చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నాడు. న్యూఢి ల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గురువారం 'పద్మ' పురస్కారాల ప్రదా నోత్సవం



జరుగుతుంది. ఈ ఏడాది జనవరి 25న ప్రకటించిన 132 మందికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేస్తున్నారు. అయితే నేడు పద్మ విభూషణ్ అవార్డులను ప్రదానం చేయగా.. టాలీవుడ్ అగ్ర నటుడు మెగాస్టార్ చిరంజీవి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారాన్నిఅందుకున్నాడు. సినీ రంగంలో చిరంజీవి చేసిన సేవలకుగాను ఈ అవార్డు వరించింది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com